ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275
# ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 13-04- 2024 సంపుటి: 15 , సంచిక: 11, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆
Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

# పోరాడి సీఎంనయ్యా..

- సీఎంగా ఉండి బీజేపీలో చేరాల్సిన అవసరమేంటి?
- ఎన్నికల ముందు కేజ్రీవాల్ అరెస్టు అవసరమా?
- మోదీ నాయకత్వంలో బీజేపీ పట్టాలు తప్పింది
- మందిర్ పనిచేయట్లేదని అవినీతి ఎత్తుకున్నారు
- రాహుల్, ఖర్గే, వేణుగోపాల్‌లలో ఒకరు ప్రధాని
- ఇండియా టీవీ ఇంటర్వ్యూలో సీఎం రేవంత్
- ఆప్ కీ అదాలత్‌లో ముఖ్యమంత్రికి చప్పట్ల వర్షం

## ఎవరి దయతో కాదు



న్యూఢిల్లీ : "కేసీఆర్‌పై ప్రతీకారం తీర్చుకోవడం ఇంకా ప్రారంభించనే లేదు.. తుపాకీ సిద్ధంగా ఉంది. ఒక్క తూటా చాలు.. నేను పిల్లులు, కుక్కలను కొట్టను. కొడితే పులినే కొడతాను" అని సీఎం రేవంత్ రెడ్డి 'ఇండియా టీవీ' సీనియర్ జర్నలిస్ట్ రజత్ శర్మ నిర్వహించే 'ఆప్ కీ అదాలత్' కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. కేసీఆర్, కేటీఆర్‌ను కొట్టాలంటే అసెంబ్లీలోనే వెళ్లి కొట్టేవాడినని.. అందుకు కుర్చీయే (అధికారమే) అవసరం లేదని చెప్పారు. అలాగే.. కవితను తెలంగాణలో జరిగిన అవినీతికి అరెస్టు చేయలేదని, ఢిల్లీలో జరిగిన అవినీతికి అరెస్టు చేశారని రేవంత్ గుర్తుచేశారు. కేసీఆర్‌ను అరెస్టు చేస్తే తెలంగాణ ఎన్నికల్లో ఏమైనా ప్రభావం ఉండేదిగానీ.. కవిత అరెస్టు ఏ మాత్రం ప్రభావం చూపదని, ఆ అంశంపై చర్చ కూడా జరగదని ఆయన తేల్చిచెప్పారు. రావణుడు ఉన్నంతకాలం రాముడు ఉంటారని, కేసీఆర్ ఉన్నంత కాలం రేవంత్ ఉంటారని వ్యాఖ్యానించారు. 'ఆప్ కీ అదాలత్'లో పాల్గొనేందుకు రేవంత్ ప్రత్యేకంగా గురువారం ఢిల్లీకి వచ్చి వెళ్లిపోయారు. రజత్ శర్మతో పాటు ప్రేక్షకులు అడిగిన పదునైన ప్రశ్నలకు తనదైన శైలిలో ఆయన ఇచ్చిన జవాబులకు అడుగడుగునా చప్పట్ల వర్షం కురిసింది. ఈ ఇంటర్వ్యూను 'రేవంత్ రెడ్డి రోర్స్ (ఆర్ఆర్ఆర్)' పేరుతో ఇండియా టీవీ శనివారం రాత్రి ప్రసారం చేయనున్నది. ఉత్తర భారతంలో బీజేపీ ప్రాబల్యం ఎక్కువగా ఉన్న మీడియాలో రేవంత్ రెడ్డి తొలిసారి తన బలమైన ముద్ర వేశారు.

**మోదీ బూటకపు హామీలు..**

మోదీ నేతృత్వంలోని బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు రావాలంటే ఒక్క భారతదేశంలో పోటీ చేస్తే చాలదని, పాకిస్తాన్‌లో కూడా ఆ పార్టీ పోటీ చేయాలని రేవంత్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో బీజేపీ యూపీ, ఢిల్లీ, బిహార్ తదితర రాష్ట్రాల్లో అత్యధిక సీట్లు గెలుచుకుందని, ఈసారి ఆయా రాష్ట్రాల్లో మళ్లీ అన్ని సీట్లు రావడం అసాధ్యమని ఆయన పేర్కొన్నారు. కమలనాథులకు ఈసారి 200-240 సీట్లకు మించి రావని జోస్యం చెప్పారు. దక్షిణాదిన ఉన్న 129 సీట్లలో కర్ణాటకలో 10-12,

తరువాయి 2వ పేజీలో...



## రేవంత్, ఈటల రాజేందర్‌పై
# స్పెషల్ టీంల ఫోకస్

**20 మందికిపైగా సిబ్బందితో రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యుల ఫోన్ల ట్యాపింగ్ - రాధాకిషన్ స్టేట్‌మెంట్ ఆధారంగా దర్యాప్తు**

హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తేవాలనే ఏకైక ఏజెండాతో పనిచేసిన ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావు అండ్ టీం.. అప్పటి ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు చేశారు. అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డితోపాటు బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వెళ్లిన ఈటల రాజేందర్‌ను టార్గెట్‌గా చేసుకుని స్పెషల్ టీములు పనిచేశాయి. ముఖ్యంగా.. రేవంత్, ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితుల ప్రతి కదలికా తెలుసుకునేందుకు, వారు మాట్లాడుకునే ప్రతి మాటా వినేందుకు 20 మందికిపైగా సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. వారి ఫోన్లు ట్యాప్ చేయడంతోపాటు ఎక్కడికెళ్తున్నారు? ఏం చేస్తున్నారు? వంటి వివరాలను ఆ బృందం సేకరించి ఎప్పటికప్పుడు నాటి ప్రభుత్వ పెద్దలకు చేరవేసింది.

తరువాయి 2వ పేజీలో...



# సీబీఐ కస్టడీకి కవిత

- 3 రోజులు విచారించేందుకు కోర్టు అనుమతి
- 15న తిరిగి హాజరు పరచాలని ఆదేశం
- సీబీఐ కస్టడీలోనూ ఆమెకు ప్రత్యేక వసతులు
- సోదరుడు కేటీఆర్‌ను కలిసేందుకు అనుమతి
- కేసే లేదు.. విచారణేం చేస్తారన్న కవిత

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహాడ్ జైలులో ఉన్న కవితను మూడు రోజులు కస్టడీకి తీసుకుని విచారించేందుకు సీబీఐకి న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న కవితను గురువారం అరెస్టు చేస్తున్నట్టు సీబీఐ తెలిపింది. ఈ మేరకు కవిత భర్త అనిల్‌కు సమాచారం అందించింది. శుక్రవారం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో కవితను సీబీఐ ప్రవేశ పెట్టింది. కవితను ఈ నెల 6న తిహాడ్ జైలులోనే విచారించామని, ఆమె విచారణకు సహకరించలేదని సీబీఐ తరఫున ప్రత్యేక న్యాయవాది కోర్టుకు తెలిపారు. మద్యం వ్యాపారులను, అరవింద్ కేజ్రీవాల్‌కు కలిపిందే కవిత అని, కేసులో కవిత కీలక సూత్రధారి, పాత్రధారి అని, అందుకే కవిత స్టేట్‌మెంట్ రికార్డు చేయాల్సి ఉందని చెప్పారు. కవితను 5 రోజుల కస్టడీకి అనుమతి ఇవ్వాలని కోరారు. కవిత తరఫున న్యాయవాది విక్రమ్ చౌదరి వర్చువల్‌గా వాదనలు వినిపించారు. కవితను సీబీఐ విచారణకు అనుమతి ఇవ్వడంపై పిటిషన్ పెండింగ్‌లో ఉందని, అటువంటి సమయంలో ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. కవితను విచారించాలనుకుంటే ముందే సమాచారం ఇవ్వాలని కోర్టు ఆదేశాలు ఉన్నాయని, వాటిని సీబీఐ పట్టించుకోలేదని చెప్పారు. దీనికి సీబీఐ తరఫున న్యాయవాది అభ్యంతరం తెలిపారు. ఒకరోజు ముందే సమాచారం ఇచ్చామని చెప్పారు. కవితను అరెస్టు చేసిన విషయం భర్తకు గురువారం మధ్యాహ్నం మెసేజ్ చేశామని వెల్లడించారు. కోర్టు అనుమతితోనే కవితను అరెస్టు చేసినట్టు సీబీఐ తరఫు న్యాయవాది తెలిపారు. సీబీఐ రిమాండ్ రిపోర్టులు, ప్రస్తావించిన విషయాలు చాలా పాతవని, వాటి ఆధారంగా అరెస్టు చేయాల్సిన అవసరం విక్రమ్ చౌదరి ఏముందని ప్రశ్నించారు. వాదనలు విన్న న్యాయమూర్తి కావేరి భవేజా సీబీఐ ప్రశ్నించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌తో పాటు, అరెస్టును సవాల్ చేస్తూ దాఖలైన రెండు పిటిషన్లను కొట్టివేశారు. కవితను 3 రోజులు సీబీఐ కస్టడీకి అనుమతి ఇస్తూ తీర్పు వెల్లడించారు. ఆమెను ఈ నెల 15న కోర్టులో హాజరుపరచాలని సీబీఐని ఆదేశించారు.

**అసలు కేసే లేదు... విచారణ ఏం చేస్తారు?**

కోర్టు హాలు లోపలికి వచ్చేటప్పుడు, బయటికి వెళ్లేటప్పుడు కవిత మీడియాతో మాట్లాడారు. "సీబీఐ అరెస్టు అక్రమం. సీబీఐ చేస్తున్నది తప్పు. అసలు కేసే లేదు. విచారణేం చేస్తారు?" అన్నారు. కోర్టు లోపల కూడా కవిత తన వాదనను న్యాయమూర్తి ఎదుట వినిపించారు. నిబంధనలను అనుసరించే కవితను అరెస్టు చేశామని సీబీఐ తరఫున న్యాయవాది కోర్టులో

తరువాయి 2వ పేజీలో...

## కేసీఆర్ కాళ్లు మొక్కి వెంకట్రామిరెడ్డి
# టికెట్ తెచ్చుకున్నారు

**- మంత్రి కొండా సురేఖ**



హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ పై విమర్శలు గుప్పించారు మంత్రి కొండా సురేఖ. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ ను విమర్శించే హక్కు లేదన్నారు. మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్ కాళ్లు మొక్కి టికెట్ తెచ్చుకున్నారని ప్రజలను మోసం చేయడం కోసం వస్తున్నారని విమర్శించారు. ఎంపీలుగా బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవగానే బీజేపీకి తాకట్టు పెడతారని ఆరోపించారు. సునీత లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి తన సొంత లాభం కోసం బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళిందని విమర్శించారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కొండా సురేఖ గుర్తు చేశారు. తెలంగాణ నుండి 14 నుండి 15 ఎంపీ సీట్లు గెలిచి సోనియా గాంధీకి ఇవ్వాలని సూచించారు. కార్యకర్తలతోనే ప్రభుత్వాలు వస్తాయని ప్రతి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు గ్యారెంటీల గురించి చెప్పాలని సూచించారు. బీసీ బిడ్డ నిరుపేదంలో కుటుంబంలో పుట్టిన నీలం మదును గెలిపించాలని కొండా సురేఖ కోరారు.



2లో..

# మల్కాజ్ గిరి మినీ ఇండియా

- కాంగ్రెస్ వచ్చేది సచ్చేది లేదు
- 40 సీట్లు వచ్చే రాహుల్ ఎలా ప్రధాని అవుతారు
- మోదీ ఏనాడు అబద్ధపు వాగ్దానాలు ఇవ్వలేదు
- మల్కాజగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్



# పోరాడి సీఎంనయ్యా..

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణలో రెండు సీట్ల కంటే ఎక్కువ రావని.. అలాంటప్పుడు దేశవ్యాప్తంగా 400 సీట్లు ఎక్కణ్నుంచి వస్తాయని ప్రశ్నించారు. కేసీఆర్ కూడా అసెంబ్లీ ఎన్నికల్లో తమకు 100 సీట్లకు పైగా వస్తాయన్నారని.. కానీ 39 మాత్రమే వచ్చాయని గుర్తుచేశారు. రాజకీయ నాయకులు ఒక వాతావరణం కల్పించేందుకు.. వాట్సాప్ యూనివర్సిటీల్లో ప్రచారం కోసం గొప్పలు చెప్పుకోవడం సహజమని పేర్కొన్నారు. మోదీ అసలు విజయం వాట్సాప్ యూనివర్సిటీల్లోనేనని ఎద్దేవా చేశారు. ఈసారి ప్రజలు ఆలోచిస్తున్నారని.. నిరుద్యోగం, అధిక ధరలు జనంపై తీవ్ర ప్రభావం చూపుతాయని రేవంత్ స్పష్టం చేశారు. యువకుల్లో 62 శాతం నిరుద్యోగులేనని.. వారు మోదీ వ్యతిరేకులేనని ఒక సర్వేలో తేలిందని గుర్తుచేశారు. నిత్యావసర వస్తువులు, గ్యాస్ సిలిండర్ల ధరలు పెరిగాయని.. మోదీ అన్నీ బూటకపు హామీలు ఇచ్చారని ధ్వజమెత్తారు. 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన మోదీ.. 7 కోట్ల మందికే ఇచ్చారని.. పార్లమెంట్‌లో తాను అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెప్పారని వెల్లడించారు. జన్ ధన్ ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామన్నారని.. ఆ డబ్బులు ఎక్కడొచ్చాయని అడిగారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తారని చెప్పారని.. కానీ ఇవాళ ఢిల్లీలో కూడా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, నెలల తరబడి రైతులు ధర్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు చేసిన వాగ్దానం ప్రకారం ఇళ్లు ఎక్కడ ఇచ్చారని నిలదీశారు. అయినప్పటికీ మోదీ మూడోసారి ప్రధాని అవుతానని కలలు కంటున్నారని వ్యంగ్యంగా అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 67 సంవత్సరాల్లో 14 మంది ప్రధానమంత్రులు రూ.55 లక్షల కోట్లు అప్పు చేస్తే.. మోదీ గత పదేళ్లలో రూ.113 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని.. ఆ డబ్బంతా ఎక్కడకు వెళ్లిందని నిలదీశారు. గత ప్రధానులు ఎన్నో ఆనకట్టలు కట్టారని, ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.

**వ్యవస్థలతోపోరాడను..**

"మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చేసిన రాహుల్‌గాంధీ.. మోదీని 'కౌకదార్ చోర్‌హై' అంటారు. మీరు మాత్రం మోదీని 'బడే భాయ్' అంటారు? అని రజత్‌శర్మ ప్రశ్నించగా.. "మీరు పరిస్థితిని అర్థం చేసుకోవాలి. నేను సీఎం అయ్యాక తొలిసారి ప్ర?ధాని మోదీ మా రాష్ట్రానికి వచ్చారు. మేమిద్దరమూ ఒకే వేదికపై కూర్చున్నాము. ప్రధానిగా ఆయన దేశానికేపెద్దన్నలాంటివారు. నాకేకాదు, ఈ దేశంలో ముఖ్యమంత్రులందరికీ ఆయన బడేభాయ్ లాంటివారు. అందుకే.. 'మీరు పెద్దరికం చూపాలి. మీరు గుజరాత్‌కు గిఫ్ట్ సిటీ తెచ్చారు. సబర్మతీ రివర్ ఫ్రంట్‌ను ఏర్పాటుచేశారు. మా తె లంగాణకు కూడా మూసీ రివర్ ఫ్రంట్ ఇవ్వండి. అభివృద్ధి కోసం ఎన్ని నిధులివ్వాల్సి ఉంటే అన్ని నిధులూ ఇచ్చి 'బడే భాయ్' అని నిరూపించుకోండి' అని చెప్పాను" అని రేవంత్ జవాబిచ్చారు. మోదీ ఎప్పుడూ 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ గురించి మాట్లాడతారని.. అది రావాలంటే దేశంలో ఐదు మెట్రోపాలిటన్ నగరాలు ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా.. అన్నీ అభివృద్ధి చెందాలని రేవంత్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఐటీ, ఫార్మా రంగాల్లో పెట్టుబడులు రావాలన్నారు. 'మోదీజీ, మీరు తెలంగాణకు అన్యాయం చేశారు. తెలంగాణకు రావల్సిన ప్రాజెక్టులన్నీ భయపెట్టి, బెదిరించి గుజరాత్ కు తీసుకువెళుతున్నారు. అందుకే బడేభాయ్ లాగా మాకు మద్దతివ్వాలి' అని చెప్పానని రేవంత్ తెలిపారు. ప్రధానితో తన సమావేశం ఇద్దరు రాజకీయ నేతల మధ్య భేటీ కాదని.. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాధినేతల మధ్య సమావేశమని రేవంత్ వివరణ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలుండాలని.. వ్యవస్థలతో తాను పోరాడదల్చుకోలేదని సీఎం స్పష్టం చేశారు. కేంద్రం, గవర్నర్, ప్రధాని లాంటి వ్యవస్థలతో తాను పోరాడనని.. బీజేపీతో సైద్ధాంతిక పోరాటం చేస్తానని తేల్చిచెప్పారు. "కానీ రాహుల్ గాంధీ కేంద్రంతో రోజూ పోరాడుతూనే ఉంటారు కదా?" అన్న ప్రశ్నకు.. రాహుల్ కూడా బీజేపీతో సైద్ధాంతిక పోరాటమే చేస్తున్నారని సమాధానమిచ్చారు. రాహుల్ ఒక రాజకీయ పార్టీ అధినేతగా మాట్లాడడం వేరని.. ఒక సీఎంగా తాను మాట్లాడుతున్నప్పుడు రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుంటానని స్పష్టత ఇచ్చారు.

**అదానీ జేబులో డబ్బులతో..**

"రాహుల్ గాంధీ గౌతమ్ అదానీని జేబు దొంగ అన్నారు. మౌనంగా జేబు కత్తిరిస్తారని విమర్శించారు. కానీ మీరు సీఎం కాగానే అదానీకి రూ.12,500 కోట్ల మేర ప్రాజెక్టులు ఇచ్చారు కదా?" అని ర జత్ శర్మ ప్రశ్నించగా.. రేవంత్ గట్టిగా బదులిచ్చారు. ప్రభుత్వం నిర్మించిన రేవులు, విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, నవరత్న సంస్థలను మోదీ అతి చౌకధరలకు అదానీకి కట్టబెట్టారని.. తాను అదానీ జేబులో ఉన్న డబ్బులతో తెలంగాణలో పెట్టుబడులు పెట్టించానని, రెంటికీ తేడా అది అని చెప్పారు. తాను తెలంగాణ ఆస్తులేవీ అదానీకి కట్టబెట్టలేదని.. విద్యుత్, కృత్రిమ మేధ రంగాల్లో అదానీ పెట్టుబడులు స్వీకరించానని గుర్తుచేశారు. అదానీ అయినా, అంబానీ అయినా టాటా అయినా బిర్లా అయినా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకొస్తే తాను ఆహ్వానిస్తానని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అన్నిటినీ చవకగా అదానీకి కట్టబెడుతోందంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు సరైనవేనని రేవంత్ పేర్కొన్నారు. అదానీతో రేవంత్ దిగిన ఫొటోను రజత్ శర్మ ప్రదర్శించినప్పుడు.. 'మంచి ఫొటో' అని రేవంత్ కితాబిచ్చారు. తానేమీ అదానీని రహస్యంగా కలుసుకోలేదని.. బహిరంగంగా ప్రజల ముందు కలుసుకుని, పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరానని గుర్తుచేశారు. 'మీరు కూడా తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెడితే ఆహ్వానిస్తాను' అని రజత్‌శర్మపై చలోక్తి విసిరారు. తాను సీఎంగా ఉన్న తెలంగాణలో అదానీని దోపిడీ చేయనివ్వనని స్పష్టం చేశారు."పెట్టుబడిదారులకు నేను భరోసాగా నిలుస్తాను. గ్యారంటీ ఇస్తాను. కానీ, దోపిడీ మాత్రం చేయనివ్వను. పెట్టుబడికి లూటీకి తేడా ఉంది" అని రేవంత్ వ్యాఖ్యానించారు.

**కేజ్రీ అరెస్టు అక్రమమే..**

కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్టు చేశారని.. అందువల్ల ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగడంలో తప్పేమీ లేదని రేవంత్ అన్నారు. రెండేళ్లుగా కేసులు నడుస్తుంటే ఎన్నికల సమయంలో ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. "రెండు నెలల తర్వాత అరెస్టు చేసి ఉంటే కొంప మునిగేది కాదు కదా? సాక్ష్యాధారాలుంటే రెండేళ్లుగా ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని నిలదీశారు. అవినీతికి శిక్ష పడకూడదని తాను అనట్లేదని.. కానీ ఎలా అరెస్టు చేశారో కోట్లాది మంది ప్రజలు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇది దేశానికి మంచిదా అని అడిగారు. "వంద కోట్ల రూపాయలు మద్యం వ్యాపారుల నుంచి తీసుకుని గోవా, పంజాబ్ ఎన్నికల్లో ఉపయోగించారనేదే కదా మీ ఆరోపణ! కానీ.. అదే మద్యం వ్యాపారి ఎన్నికల బాండ్ల రూపంలో రూ.400-500 కోట్లు భారతీయ జనతా పార్టీకి అరెస్టు తర్వాత ఇచ్చారు" అని రేవంత్ గుర్తుచేశారు. "బీజేపీ వైట్‌లో తీసుకుంది. వారు బ్లాక్‌లో తీసుకున్నారు ఏం తేడా?" అని ప్రశ్నించారు. దీని ప్రభావం ఎన్నికలపై తప్పకుండా ఉంటుందని.. ప్రజలు అన్నీ చూస్తున్నారని తెలిపారు. రూ.22,500 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో వసూలుచేస్తే అందులో రూ.7వేల కోట్లు బీజేపీకి వచ్చాయని గుర్తుచేశారు. బీజేపీకి నిధులిచ్చినవారంతా ఎవరు? అని నిలదీశారు. వారంతా ఆకాశం నుంచి ఊడిపడలేదు కదా అని వ్యాఖ్యానించారు. బీజేపీకి, బీఆర్ఎసకు, టీఎంసీకి తేడా ఏమున్నదని.. బీజేపీ నీతి వాక్యాలు ఎందుకు పలుకుతోందని ప్రశ్నించారు. బీజేపీకి, ఇతర అవినీతి పార్టీలకూ తేడా లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను విద్యార్థి పరిషత్ కాలం నుంచీ బీజేపీని చూస్తున్నానని.. ఎన్నికల ముందు ఎప్పుడూ బీజేపీ ఒక ఎజెండాను ఖరారు చేస్తుందని.. కానీ మొదటిసారి మోదీ నాయకత్వంలో బీజేపీ ఖరారు చేసిన ఎజెండా ప్రకారం ఎన్నికల్లోకి వెళ్లడం లేదని రేవంత్ విశ్లేషించారు. మోదీ నాయకత్వంలో బీజేపీ పట్టాలు తప్పిందన్నారు. 2024 ఎన్నికల్లో రామమందిరం పేరుతో ఎన్నికల్లోకి వెళ్లాలని నిర్ణయించారని.. కానీ మందిర నిర్మాణం పూర్తికాగానే సోరేన్, కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని.. ఇప్పుడు టీవీల్లో రామమందిరం బదులు అరెస్టుల గురించి చర్చ జరుగుతోందని రేవంత్ గుర్తుచేశారు. బీజేపీవారు తమ ఎజెండాను తామే నీరుగార్చారని వ్యాఖ్యానించారు. అవినీతిపరులను వదిలిపెట్టబోనని, అందర్నీ జైలుకు పంపిస్తానని మోదీ అంటున్నారని.. అలా అయితే హిమంత విశ్వ శర్మ, జ్యోతిరాదిత్య సింధియా, నవీన్ జిందాల్, అశోక్ చవాన్, అజిత్ పవార్‌పై కూడా కేసులు ఉన్నాయి కదా వారిని ఎందుకు జైలుకు పంపలేదు? అని రేవంత్ నిలదీశారు. ఈడీ కేసులున్నవారందరూ బీజేపీలో చేరిన వెంటనే మహాత్ములయ్యారని ఎద్దేవా చేశారు. వారందర్నీ పక్కన పెట్టుకుని తాను అవినీతికి వ్యతిరేకినని మోదీ అంటున్నారని మండిపడ్డారు. మోదీ అవినీతిపరుడని తాను అనడం లేదని.. కానీ ఆయన పక్కన ఉన్నవారి సంగతేమిటని ప్రశ్నించారు. అవినీతిపరులను లోపలికి పంపిస్తానని మోదీ అంటే బీజేపీలోకి పంపించడమా అని అడిగారు.

**అలాగే మాట్లాడతారు..**

కాంగ్రెస్ నుంచి వెళ్లిపోయినవారు బీజేపీ భాషలో మాట్లాడడంలో ఆశ్చర్యంలేదని.. పదవుల కోసం, కేసుల నుంచి తప్పించుకునేందుకు వారు అలా మాట్లాడతారని రేవంత్ అన్నారు. ఈడీ కేసుల వల్ల బీజేపీలో చేరేవారు పెరుగుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఆదాయ పన్ను, సీబీఐ, ఈడీ, నార్కోటిక్స్ కేసుల్లో ఏదో ఒకటి ఎంచుకొమ్మని మోదీ వారిని బెదిరిస్తున్నారని విమర్శించారు. "మరి బీఆర్ ఎస్ నేతల్ని మీ పార్టీలో చేర్చుకుంటున్నారు కదా? మీరు కూడా వాషింగ్ మెషీన్ వాడుతున్నారా?" అని అడగ్గా.. తామింకా వాషింగ్ మెషీన్ కొనుక్కోలేదని రేవంత్ బదులిచ్చారు.

# సీబీఐ కస్టడీకి కవిత

మొదటి పేజీ తరువాయి...

తెలిపినప్పుడు కవిత అభ్యంతరం తెలిపారు. సీబీఐ చెబుతున్నట్టు తన అరెస్టుపై ముందస్తు సమాచారం ఇవ్వలేదన్నారు. బుధవారం రాత్రి 10.30 నిమిషాలకు సీబీఐ తనను అరెస్టు చేసే అవకాశం ఉందని జైలు సిబ్బంది ద్వారా చూచాయగా సమాచారం అందిందని పేర్కొన్నారు. గురువారం ఉదయం తనను సీబీఐ అరెస్టు చేసిందని, దీనిపై న్యాయ సలహా తీసుకుంటానని, తన న్యాయవాదులతో మాట్లాడేందుకు అనుమతివ్వాలని జైలు అధికారులను కోరారనని తెలిపారు. రోజూ తన భర్తతో 5 నిమిషాలు మాట్లాడేందుకు కోర్టు అనుమతి ఉందని, అందుకే గురువారం ఈ విషయాన్ని తన భర్తకు తెలియజేశానని వెల్లడించారు.

**అనిల్, కేటీఆర్‌లకు అనుమతి**

కవితను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నుంచి సాయంత్రం నేరుగా సీబీఐ కార్యాలయానికి తీసుకెళ్లారు. మూడు రోజుల పాటు సీబీఐ కస్టడీలో ఉండనున్న కవితను రోజూ సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్య నలుగురు కలిసేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. కవిత న్యాయవాది మోహిత్‌రావుతో ప్రతి రోజూ 30 నిమిషాలు భేటీ కావొచ్చని ఉత్తర్వుల్లో న్యాయమూర్తి తెలిపారు. కవిత భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, వ్యక్తిగత సహాయకుడు శరత్ రోజూ 15 నిమిషాల పాటు కవితను కలిసి మాట్లాడవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రోజూ ఇంటి భోజనం చేసేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. కవిత కోరిక మేరకు సీబీఐ కస్టడీలో ఉండే మూడు రోజులు జపమాల, దుస్తులు, పరుపు, దుప్పట్లు, దిండు, టవల్స్ ఉంచుకొనేందుకు అనుమతి ఇచ్చింది. ప్రతి 48 గంటలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని చెప్పింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే కవితను విచారించాలని సీబీఐని కోర్టు ఆదేశించింది.

# నేడు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం..

మెట్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి) : సబ్ స్టేషన్ మెంటనేన్స్, లైన్లో కొమ్మలు కొట్టడం, అభివృద్ధి పనులహో దృష్యాహొశనివారం పట్టణంలో విద్యుత్ సరఫరకు అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈలు రవి, అమరేందర్ లు తెలిపారు . ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మెట్‌పల్లి పట్టణంలోని 2 సెక్షన్ పరధిలోనిహొ క్లబ్,కళానగర్, దోబీఘాట్,సుల్తాన్ పుర,రాంనగర్, ఆదర్శనగర్,సంఘం హాస్పిటల్ ,అయ్యప్ప దేవాలయం, బ్రూక్లీన్ స్కూల్, డిడి నగర్, రబ్బానిపురా, కుంట్ల, వాటర్ ట్యాంక్ , డిసిఎంఎస్ గోదాం, న్యూ బస్టాండ్, కేడీసీసీ బ్యాంక్, బాలకృష్ణనగర్ ,దుబ్బ వాడ,హొమార్కెట్ ఏరియా ,రామాలయం, రేగుంట, వెంకట్రావుపేట,రత్నలబాగు, సెక్షన్ 1 పరిధిలో ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు టౌన్ 1సెక్షన్ పరిధిలో గల పాత బస్టాండ్, వెల్లుల్ల రోడ్, డిపో శాంతి నగర్ రెడ్డి కాలనీ, సాయికృష్ణ మహాలక్ష్మినగర్ బీడి కాలనీ పోస్ట్ ఆఫీసు రేగుంట రోడ్డు సింగపూర్ ఇంద్ర నగర్ వేంపేట రోడ్ అంబేత్కర్ నగర్ మఠంవాడ లైబ్రరీ మార్కెట్ చైతన్య నగర్ ఏకలవ్య నగర్ మంచాల శివుడు సాయిరామ్ కాలనీ మున్సిపల్ మొదలగు ఏరియాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.



# మల్కాజ్ గిరి మినీ ఇండియా

## - కాంగ్రెస్ వచ్చేది సచ్చేది లేదు

**- 40 సీట్లు వచ్చే రాహుల్ ఎలా ప్రధాని అవుతారు**

**- మోదీ ఏనాడు అబద్ధపు వాగ్దానాలు ఇవ్వలేదు**

**- మల్కాజిగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్**

మల్కాజిగిరి, ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి): మౌలాలీ లో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ లో పాల్గొన్న ఈటల రాజేందర్..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్ గిరి మినీ ఇండియా. ఇతర రాష్ట్రాల వారే కాకుండా.. తెలంగాణలో ఉన్న అన్ని జిల్లాల వారు ఇక్కడ ఉంటారు. ఆలోచనాపరులు. రేవంత్ రెడ్డి తాల్ బోల్ మాటలకు గ్రామాల ప్రజలు వంగిపోయారు. మహిళల, రైతు, యువకుల, విద్యార్థుల డిక్లరేషన్ ఇచ్చారు. ఇలాంటి హామీలు ఇస్తున్నప్పుడు చర్చ పెట్టే భాధ్యత మేధావుల మీద ఉంటుంది. అమలు అవుతాయా కావా చర్చ పెట్టాల్సి ఉండే, కానీ ఆపని జరగక ప్రజలు మోసపోయారు.కళ్యాణలక్ష్మి లక్ష రూపాయలు ఇస్తున్నారు. దానికి తోడు తులంబంగారం ఇస్తా అన్నారు రేవంత్.. అమ్మాయి పెళ్లికి ఆసరాగా తల్లిదండ్రులకు పెళ్లిపీటల మీద ఇస్తామన్న లక్ష రూపాయల చెక్కులే పిల్లలు పుట్టాక వస్తున్నాయి. ఈ హామీలు చూసి మాజీ ఆర్థిక మంత్రిగా పిచ్చొన్ని అయిపోయిన. పెన్షన్లు సగ్గంగా ఇవ్వలేక పోతున్నాం.కోటిన్నర మంది మహిళలు ఉంటారు వారికి నెలకు 2500 ఇస్తే 40 వేల కోట్లు సంవత్సరానికి కావాలి. ఎలా సాధ్యం. ఎవరన్నా ప్రశించారా ? రైతుబంధు ఇవ్వాలంటే అన్నీ ఖర్చులు దిగ్బంధం చేస్తే తప్ప గత ప్రభుత్వం ఇవ్వలేక పోయింది. రేవంత్ రైతులకు 15000, కౌలు రైతులకు 12000 ఇస్తా అన్నారు. సోయి ఉండి హామీలు ఇచ్చారా ? ఇప్పుడు లంకెబిందెలు ఉన్నాయని వచ్చా.. ఉత్త బిందెలే ఉన్నాయి అని రేవంత్ అంటున్నారు. తెలంగాణ వచ్చిన నాడు మద్యం ఆదాయం 10,700 కోట్లు.. ఈనాడు అది 45 వేల కోట్లు. ఈ ఆదాయం కోసం ఎంతో మంది మహిళల పుస్తెల తాళ్ళు తెగిపడ్డాయి. అయినా ఆ ఆదాయం వస్తేనే జీతాలు, పెన్షన్లు వస్తున్నాయి. ఇలాంటి రాష్ట్రంలో ఇన్ని హామీలు ఇచ్చారు. ఒక్క ఫ్రీ బస్ తప్ప ఏ హామీ అమలు కావడం లేదు. మళ్లీ ఇప్పుడు వచ్చి 17 ఎంపీ సీట్లు గెలిపిస్తే హామీలు అన్నీ అమలు చేస్తా అని అంటున్నారు. మనం ఏమన్నా పిచ్చోళ్ళల కనిపిస్తున్నామా ? 40 సీట్లు వచ్చే రాహుల్ ఎలా ప్రధాని అవుతారు. వచ్చేది సచ్చేది లేదు. మోదీ ఏనాడు అబద్ధపు వాగ్దానాలు ఇవ్వలేదు. 370 రద్దు చేస్తాం అన్నారు. కాశ్మీరు ను భారత్ లో అంతర్భాగం చేశారు. 500 ఏళ్ళ నాటి కలను సాకారం చేసి.. అయోధ్య రామమందిరం నిర్మాణం చేసి భారతజాతికి అంకితం చేశారు. భారత ఆత్మగౌరవం బావుటా ఎగురవేసిన బిడ్డ మోదీ గారు. సుబిక్ష సుసంపన్న భారత దేశం కోసం మళ్లీ ప్రధాని కావాలని దేశ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. మల్కాజిగిరి ప్రజల ప్రేమకు ముద్దుగడైన ప్రధాని గారు. ఆప్ జరూర్ జీతేగా జీత్ కే ఆవో అని చెప్పారు. ఇది కొత్తగా ఏర్పడ్డ సిటీ.. ఇక్కడ రోడ్లు, డ్రైనేజీ, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇలా అనేక సమస్యలు ఉన్నాయి వాటిని తీర్చడానికి నాకు అవకాశం ఇవ్వమని కోరుతున్నాను.

మీకోసం మోదీ గారి దగ్గర నుండి నిధులు తీసుకువస్త.. రేవంత్ ఇచ్చిన హామీల అమలకు కొట్లడతా.. రెండు భాధ్యతలు నిర్వహిస్తా. నేను మీకు మచ్చ తెను. నేను అనుభవించిన బాధ ఈనాడు పిల్లలు అనుభవించ వద్దు అని మొదటి ఆర్థిక మంత్రిగా సన్నబియ్యం పథకం తెచ్చింది నేను. హైదరాబాద్ లో హాస్టల్స్ ఉండడం వల్ల ఆ కులాల్లో ఉన్న పిల్లలు పెద్ద చదువులు చదువుకున్నారు. ఆ ఉద్దేశ్యంతోనే 72 కులాలకు హాస్టల్ భవనాలు మంజూరు చేశాం. వారికి హైదరాబాద్ లో ఒక అడ్డా ఉండాలి అని ఈ భావనలు ఇచ్చాం. 40 రోజులు అసెంబ్లీలో మీటింగ్ పెట్టి బీసీ కులాల సమస్యలు తెలుసుకున్నాం. అందులో భాగమే కుల సంఘాల భవనాలు.. 250 రెసిడెన్షియల్ స్కూల్స్. కరోనా పేషంట్ దగ్గరికి వెళ్ళిన మొదటి మంత్రిని నేను. మల్కాజిగిరి అభివృద్ధి కోసం, ఈ ప్రజల ఆత్మగౌరవం కోసం, రేపటి రాష్ట్ర భవిష్యత్తు కోసం నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాను.

# రేవంత్, ఈటల రాజేందర్‌పై స్పెషల్ టీంల ఫోకస్

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యంగా, రేవంత్‌కు ఆర్థిక సాయం అందించేవారిని గుర్తించి వారి కదలికలపై నిఘా పెట్టింది. అలాగే.. ఇంటి గుట్టు మొత్తం తెలిసిన ఈటెల బీజేపీలోకి వెళ్లడంతో.. ఆయనపైనా బీఆర్ఎస్ ప్రభుత్వం అదే స్థాయిలో దృష్టి కేంద్రీకరించింది. ఈటల ఫోన్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు, ఇంట్లో పనిచేసేవారి ఫోన్లు సైతం ప్రణీత్ రావు నేతృత్వంలో ఏర్పాటైన స్పెషల్ టీం నిరంతరం ట్యాపింగ్‌లో ఉంచినట్లు తెలిసింది. వీరిద్దరిపైనా కాక.. ప్రతిపక్ష, స్వపక్ష పార్టీలోని నాయకుల ఫోన్లనూ అప్పటి బీఆర్ఎస్ కీలక నేతల ఆదేశాల మేరకు ప్రభాకర్‌రావు అంట్ టీం ట్యాప్ చేసింది.

**మా పేరు చెప్పి ఉంటారా?**

స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన ఫోన్ ట్యాపింగ్, ట్రాకింగ్, బెదిరింపులు, వసూళ్ల కేసులో టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ (ఓఎస్డీ) రాధాకిషన్ రావు స్టేట్‌మెంట్ ఆధారంగా దర్యాప్తు అధికారులు ముందుకు సాగుతున్నారు. తమ టీం ఎవరి ఆదేశా ల మేరకు, ఎవరి కోసం పనిచేసింది, ఎన్నికల సమయంలో నేతల డబ్బును పోలీస్ వాహనాల్లో ఎలా తరలించిందీ.. ఈ వివరాలన్నింటినీ రాధాకిషన్‌రావు పూసగుచ్చారు. ఆ సమాచారం మేరకు పలువురు రాజకీయ నాయకులకు నోటీసులు జారీ చేసి విచారించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. కాగా అధికారంలో ఉన్నప్పుడు రాధాకిషన్‌రావు, ప్రణీత్‌రావుతో పనులు చేయించుకున్న, వారితో టచ్‌లో ఉన్న రాజకీయ నాయకుల గుండెల్లో ఇప్పుడు రైళ్లు పరుగెడుతున్నాయి. కస్టడీలో వారు తమ పేరు చెప్పి ఉంటారా? చెబితే ఏం చెప్పి ఉంటారు? అని భయపడుతున్నారు. అలాగే.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు ఎన్నికల డబ్బు తరలింపులో కీలకపాత్ర పోషించారని, ఒక ఎస్పై బీఆర్ఎస్ పార్టీ డబ్బును టాస్క్‌ఫోర్స్ వాహనంలో తరలించారని రాధాకిషన్ రావు పోలీసులకు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వారిని విచారించి, స్టేట్‌మెంట్ రికార్డు చేసి, చట్టపరంగా తదుపరి చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

**బెయిలివ్వండి ప్లీజ్..** ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయ్యి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న తిరుపతన్న.. బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. కస్టడీ ముగిసినందున తనకు బెయిల్ మంజూరు చేయాలని అందులో కోరారు. ఈ పిటిషన్ సోమవారం నాంపల్లి కోర్టులో విచారణకు వచ్చే అవకాశం ఉంది. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో బలమైన వాదనలు వినిపించేందుకు దర్యాప్తు అధికారుల అభ్యర్థన మేరకు ప్రభుత్వం స్పెషల్ పీపీని ఏర్పాటు చేసింది.

# కడియం కావ్యకి దళితులంతా అనుకూలమే

## - కాంగ్రెస్ పార్టీ యస్ సి సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య.



ఏప్రిల్ 12 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్/వర్ధన్నపేట) వరంగల్ పార్లమెంట్ అభ్యర్తినిని కడియం కావ్య గారిని ఎవరు వ్యతిరేకించడం లేదు.బి ఆర్ యస్ బీజేపీ పార్టీలో,పార్టీలు మరె దలిత నాయకులే కావ్య ను, మాత్రమే వ్యతిరేకిస్తున్నారు ఎందుకంటే వాళ్లకు కాంగ్రెస్ పార్టీ అంటేని ఒక్క రకమైన బయం పట్టుకుంది,దేశములో ,రాష్ట్రములో ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్నాయి ఏ పార్టీకి ఉండే విధానం , ఆ పార్టీలకు ఉంటాయి .బి ఆర్ యస్ బీజేపీ వారు మాదిగ,మాల,బైండ్ల అనే సెంటిమెంట్ ఉపయోగించి కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత కార్యకర్తల ను డైవార్ట్ చేసే కుట్ర చేస్తున్నారు. ఆ కుట్రలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని నా మాదిగలను వెదుకుంటున్న. ఎన్నో యేండ్ల కా నుండి మన తాతలు కాంగ్రెస్ పార్టీ, మన అయ్యలు కాంగ్రెస్ పార్టీ,వారసత్వంగా మనతరం మనం కాంగ్రెస్ పార్టీ లో,పని చేస్తున్నాం, ఇవ్వాల సమాజములో గౌరవంగా జీవిస్తున్నాం అంటే కాంగ్రెస్ పార్టీ నే కదా. గత 10 సంవత్సరాల కానుం డి బి ఆర్ యస్ పార్టీలో పని చేసి లాబ్ది పొందిన మాదిగ సోదరులు కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న మాదిగలను డైవార్ట్ చేసే ప్రయత్న నం చేస్తున్నారు.అదే విధంగా 10 సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజక వర్గ బి ఆర్ యస్ ఏమ్మెల్యే గా ఉన్న అరూరి రమేష్ నియోజకవర్గంలో మాదిగలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసి నియోజకవర్గానికి వచ్చిన నిధులను కమీషన్ లకు కాకృతి పడి మాదిగలకు అన్యాయం చేసి ఇప్పుడు నితులు చెప్పడం విడ్డూరంగా ఉంది.ఏ ఒక్క మాదిగ కు,పని చేయని వారు,తన స్వార్థంతో బీజేపీ లో కి పోయి బీజేపీ అభ్యర్థి అయినాడు,%దీ=ూ% లో, ఏ పని చేయలేదు కాబట్టే ప్రజలు ఓడించినారు,పై గా స్థానికత గురించి మాట్లాడుతాడు,వర్ధన్నపేట లో స్థానికుడివా? మీరు బీజేపీ అభ్యర్థి డిపాజేట్ అయిన వస్తా దా? రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం కోసం మనం కడియం కావ్య ని గెలుపించుకొని సోనియాగాంధీకి బహుమానంగా ఇవ్వాలని దళిత సమాజానికి విజ్ఞప్తి చేశారు.

## శ్రీరామనవమి ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్



మెట్ పల్లి, ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి) : శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని శ్రీ కోదండ రామాలయం, ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ ఈ నెల 17 న శ్రీరామ నవమి పండగ సందర్భంగా ముందస్తుగా శ్రీ కోదండ రామాలయంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందన్నారు. పండుగ రోజు ఆలయ పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించినట్లు వెల్లడించారు. మిగతా ఆలయాల్లో కూడా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించిట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముజీబ్ సిబ్బంది పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను
## సందర్శించిన అడిషనల్ కలెక్టర్



జగిత్యాల ఏప్రిల్12 ((ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేట గ్రామం మరియు కొడిమ్యాల మండలం తిరుమలాపూర్ గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్, పి. రాంబాబు శుక్రవారం రోజు సందర్శించారు. వరి కొనుగోలు కేంద్రాల యందు నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయా లని సూచనలు ఇవ్వడం జరిగింది మరియు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందువల్ల కొనుగోలు కేంద్రాల యందు నీటి సౌకర్యం మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తగు సూచనలు చేయడం జరిగింది మరియు రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్యాల సివిల్ సప్లై డి.టి శ్రీనివాస్ , మల్యాల సివిల్ సప్లై ఇన్స్పెక్టర్, స్వామి మరియు సంబంధిత సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



ఎండపల్లి : ఏప్రిల్ 12 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఉమ్మడి వెలగటూర్ మండలంలోని స్తంభంపల్లి గ్రామంలో ఈరోజు 68 ఆవులు మరియు ఎడ్లకు 56 గేదెలకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారిని డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు ఈ కార్యక్రమంలో సిబ్బంది ఏ నాగరాజు కే కుమార్ జి నవీన్ కె నారాయణ ఎం చంద్రయ్య పి లక్ష్మి పాల్గొన్నట్లు పశు వైద్యాధికారిణి డాక్టర్ పి శ్రీ ప్రియ తెలిపారు

### గుల్లకోట విద్యుత్ ఉపకేంద్రంలో జరుగుతున్న
### నిర్వహణ పనుల వల్ల రేపు మూడు గంటల
## విద్యుత్ కు అంతరాయం



ఎండపల్లి : ఏప్రిల్ 12 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో 33/11 కిలో వాట్ల విద్యుత్ ఉప కేంద్రంలో జరుగుతున్న నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గుల్లకోట విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలైన గుల్లకోట చర్లపల్లి కొండాపూర్ గ్రామాల కు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు అందరు సహకరించాలని రాజారాంపల్లి ఏ. ఈ బండి సమ్మయ్య తెలిపారు

పేకాట స్థావరం పై దాడి

?పన్నెండు మందిపై కేసు నమోదు.

మెట్ పల్లి ఏప్రిల్12(ప్రజాకలం ప్రతినిది): పేకాట స్థావరంపై దాడి చేసి ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు మెట్పల్లి ఎస్సై ఎం చిరంజీవి తెలిపారు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజు సాయంత్రం మెట్పల్లి లోని వ్యవసాయ మార్కెట్లో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో వెళ్లి పేకాట స్థావరంపై దాడి చేసి ఎనిమిది మందిని పట్టుకొనగా నలుగురు పారిపోగా వారి వద్ద నుంచి రూ. 8120 పట్టుకొని పన్నెండు మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఎం. చిరంజీవి అన్నారు.

## మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత

కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 12:(ప్రజా కలం ప్రతినిధి)మండలంలోని పందిల్ల గ్రామానికి చెందిన ఇల్లందుల శాంతయ్య గౌడ్ 85 అనే వృద్ధుడు గురువారం మృతి చెందగా,ఆయన పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు ప్రైవేట్ వైద్య కళాశాలకు అప్పగించి ఆదర్శంగా నిలిచారు.కల్లు గీత కార్మికునిగా చాలాకాలం పని చేసిన శాంతయ్య గౌడ్,గ్రామంలో అందరితో కలివిడిగా ఉండేవాడు.సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి ఆధ్వర్యంలో ఓదెల మండలంలో నేత్ర,అవయవ,శరీర దానాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన సందర్భాల్లో, శాంతయ్యతో పాటు కుటుంబ సభ్యులు ఆరు నెలల క్రితమే స్పందించి అంగీకారం ప్రకటించారు.ఈ నేపథ్యంలో శాంతయ్య మరణించగా, ఆయన పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి దానం చేయడానికి మృతుని కూతురు పద్మ,అల్లుడు రవీందర్,మనమళ్లు కృష్ణవంశీ,వంశీకృష్ణ,మనుమరాలు స్పందన ముందుకు వచ్చారు.ఈ విషయం తెలిసిన సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మెరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో,కరీంనగర్ లోని ప్రతిమ ప్రైవేట్ మెడికల్ కాలేజీకి శాంతయ్య పార్థివ దేహాన్ని అప్పగించారు.ఈ సందర్భంగా భీష్మాచారి మాట్లాడుతూ మట్టిలోనో,నిప్పులోనో కాలి బూడిద చేయకుండా వైద్య విద్యార్థుల పరిశోధనకు దోహదపడేలా కుటుంబ సభ్యులు శాంతయ్య పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి దానం చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. దేహదానంకు సహకరించిన కుటుంబ సభ్యులకు,గ్రామస్థులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.గురువారం రాత్రి దేహదాతకు ఘనంగా నివాళులు అర్పిస్తూ గ్రామంలో దేహదాత అంతిమ యాత్ర నిర్వహించారు.అనంతరం కుటుంబ సభ్యులు,గ్రామస్థులు,గ్రామనివాసి ఎండీ.లాల్ మియా సహకారంతో శాంతయ్య పార్థివ దేహాన్ని,ప్రతిమ మెడికల్ కాలేజీ అనాటమి డిపార్ట్మెంట్ హెచ్ఓడీ డాక్టర్ కిషన్ రెడ్డికి అప్పగించారు.ఈ సందర్భంగా దేహదాత కూతురు,



అల్లుడు మాట్లాడుతూ తమ కూతురును ఎంబీబీఎస్ చదివించాలని అనుకున్నామని,కానీ ఆర్థిక ఇబ్బందులతో చదివించలేకపోయామని తెలిపారు.అప్పుడే మెడికల్ కాలేజీకి దేహదానం చేయడం ద్వారా మెడికల్ స్టూడెంట్స్ వైద్య విద్యకు దోహదపడుతుందని తెలుసుకున్నామని,ఈ అవగాహణతోనే తన తండ్రి పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి దానం చేసినట్లు పద్మ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం,డాక్టర్ వేణు,డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సదానందం,తాజా మాజీ సర్పంచ్ లావణ్య,రమేష్,ఉప సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.శాంతయ్య పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి దానం చేయడం పట్ల దేహదాత కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్,కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి,జిల్లా అధ్యక్షుడు ఆరేపెల్లి రాజమౌళి,గౌరవ అధ్యక్షుడు సానా రామ కృష్ణా రెడ్డి,సలహాదారులు నూక రమేష్,లగిశెట్టి చంద్రమౌళి,రాష్ట్ర మీడియా కార్యదర్శి,కే.ఎస్.వాసు,భీమనపల్లి. పృధ్వీరాజు తదితరులు అభినందించారు.దేహదాత కుటుంబం, పందిల్లగ్రామప్రజలు ఆదర్శంగానిలిచారని కొనియాడారు.

## బీజేపీ విజయ సంకల్ప సభ విజయవంతం చేయండి...
### - పోలింగ్ బూత్ అధ్యక్ష విజయ సంకల్ప సభ

ఏప్రిల్ 12, నర్సంపేట ప్రజాకలం ప్రతినిది భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఆధ్వర్యంలో రేపు జరగబోయే పోలింగ్ బూత్ విజయ సంకల్ప సభ విజయవంతం చేయగలరని నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు శీలం రాంబాబు అన్నారు అధ్యక్షులు మాట్లాడుతూ... బూత్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయగలరని రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ గెలుపులో భాగస్వామ్యం కావాలని ప్రతి బూత్ నుండి అత్యధిక ఓట్లు పడేవిధంగా కార్యచరణ జరపాలని అన్నారు.

నర్సంపేట పట్టణ అధ్యక్షులు లిశీలం రాంబాబు దశాదిశా నిర్దేశించడం జరిగింది కావున ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట పట్టణ బిజెపి ఇన్చార్జ్ గుడిపూడి రాధాకృష్ణ నర్సంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి కొంపెల్లి



రాజు,గూడూరు సందీప్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్ ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), పొదిళ్ల రామచందర్, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ శివాంజన్ సింగ్, మల్లాజీ నరేందర్, మధ్యల శ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, కందగట్ల నాగరాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ ప్రభాకర్, కార్యదర్శి ఠాకూర్ విజయ్ సింగ్ ,చేనునరేష్, యువ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి కుసుమ భవాని శంకర్ ఉపాధ్యక్షులు కోమండ్ల సప్తగిరి తదితరులు పాల్గొన్నారు

## నర్సంపేట కు వచ్చిన నిధులు వెనక్కి వెళ్ళకూడదని
## పూలతో నిరసన కార్యక్రమం చేపట్టిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



ఏప్రిల్ 12, నర్సంపేట ప్రజాకలం ప్రతినిది గతంలో మంజూరైన రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య పద్దతిలో, ఎన్నికల కోడ్ ను గౌరవిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా పూలతో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. నిరసన కార్యక్రమాల డిమాండ్లు... గత 5 ఎండ్లలో వరంగల్ జిల్లాలోనే అభివృద్ధి పథంలో నర్సంపేట నియోజకవర్గం ప్రథమ స్థానంలో ఉంది. వాటికి సంబంధించిన అన్ని వర్గాల్లో శాఖలపరంగా ముఖ్యంగా ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం నిధులను గతంలోనే మంజూరు చేయించి, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తవడం జరిగింది. ప్రస్తుతం ఆ నిధులన్నీ అందుబాటులో ఉన్నాయి.వాటిని ల్యాప్స్ కాకుండా, తిరిగి వెనుకకు పోకుండా సకాలంలో సద్వినియోగపర్చుకోవాలి.. వాటి విషయమై ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించాలి. అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి తగు చర్యలు వెంటనే చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ కోరుతుంది.అన్నారు నియోజకవర్గంలో ప్రస్తుతం చాలావరకు అభివృద్ధి పనులు ప్రారంభమై వివిధ దశల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. గత 2023-24 ఆర్థిక సంవత్సరంలో పలు గ్రాంట్ (సీర్ , మారర్ , పీఎంజేజీ , ల ద్వారా అనేక నిధులను నియోజకవర్గానికి మంజూరు చేయించడం జరిగింది, ఆ పనులు ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ప్రతీ మండలం, ప్రతీ గ్రామం, ప్రతీ తండ, ప్రతీ పల్లె అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని, నీ-నా బేధం లేకుండా నియోజకవర్గంలో టెండర్ల ప్రక్రియ ముగించుకొని అందుబాటులో ఉన్నాయి రోడ్డు %ది% రవాణా రంగంలో పెండింగ్ లో ఉన్న పనులను కొత్త ప్రభుత్వం, కొత్త ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాము. నర్సంపేట నియోజకవర్గంలో జీవో నెంబర్ 447 అనుసరించి సీర్ గ్రాంట్ ద్వారా 23 కోట్ల రూపాయల నిధులతో 18 రోడ్లు మంజూరయ్యాయి. జీవో 396 అనుసరించి 40 కోట్ల 13 లక్షలు రూపాయల నిధులతో 13 రోడ్లతో పాటు 3 బ్రిడ్జిలు కూడా మంజూరయ్యాయి. జీవో నెంబర్ 260 అనుసరించి 36 కోట్ల 56 లక్షల రూపాయల నిధులతో 25 BT రోడ్లు మంజురయ్యాయి. జీవో నెంబర్ 242 అనుసరించి 37 కోట్ల 42 లక్షల రూపాయలతో 24 BT రోడ్లు మంజూరయ్యాయి. కేవలం మంజూరు మాత్రమే కాదు, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తిచేయడం జరిగింది, మెజారిటీ పనులకు అగ్రిమెంట్ ప్రక్రియ కూడా ముగిసింది. ఈ పనులను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ప్రధానంగా రవాణా రంగంలో ఇరిగేషన్ శాఖ కింద మంజూరైన 43 కోట్ల 46 లక్షల నిధులను ఇటీవలే రద్దు చేసినట్లు పలు వార్తాపత్రికల్లో వార్తలు వచ్చాయి. పీఎంజేజీ గ్రాంట్ కింద మంజూరై, కాంట్రాక్టర్లు, టెండర్లు ప్రక్రియ పూర్తైన 24 కోట్ల రూపాయల పనులను ఇటీవలే రద్దు చేశారు. నియోజకవర్గంలో 200 కోట్ల 51 లక్ష విలువైన పనులకు టెండర్లయి, అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తిచేసుకుని, పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్లు, ప్రస్తుతం ఎక్కడా కూడా పనిచేస్తున్నట్లు దాఖలాలు లేవు. గతంలో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సిసి, బిటి, ఇతర అభివృద్ధి పనుల విపరీతంగా కొనసాగేవి, కానీ ప్రస్తుతం ఎక్కడా కూడా అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు కనబడం లేదు. బ్రిడ్జిలను మినహాయించుకొని మొత్తం 80 బిటి రోడ్లు, అంటే 160 గ్రామాలను అనుసంధానం చేసే రోడ్ల నిర్మాణ పనులు ఎందుకు చేయడం లేదు. మొత్తం 165 కి.మీ. నిడివి గల బిటి రోడ్లను ప్రారంభించే దశలో ప్రస్తుతం ఉన్నాయి. ఎందుకు ఇప్పటివరకు ప్రారంభించట్లేదు, ఎందుకు వీటి విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులతో స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు సమీక్ష నిర్వహించట్లేదు అని మేము ప్రశ్నిస్తున్నాము.. అసలు ఈ అభివృద్ధి పనుల పట్ల స్థానిక ఎమ్మెల్యే కు పట్టింపు ఉందా? లేదా? ఈ పనులన్నీ కూడా స్థానిక గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజల విజ్ఞప్తి మేరకు, డిమాండ్ మేరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు తీసుకురావడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికలు పోయినయ్.. పార్లమెంట్ ఎన్నికలు వచ్చినయ్.. కానీ ఒక్క అభివృద్ధి పనైనా అయ్యిందా? గతంలో మంజూరై కొనసాగుతున్న అభివృద్ధి పనులు ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు... తక్షణమే పనులను ప్రారంభించాలని నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఆన్ గోయింగ్ పనులు జరగడానికి అనుకూలమైన కాలం ఈ ఎండాకాలం, కానీ పనులుఎందుకు ఆగాయి? ఎవరు ఆపారు? 80 బిటి రోడ్లతో అనుసంధానం కాబడుతున్నగ్రామప్రజలకువిజ్ఞప్తి చేస్తున్నాము..

### అఖిల భారత యాదవ మహాసభ జిల్లా
## ఉపాధ్యక్షునిగా లక్ష్మణ్ యాదవ్

పెద్దపల్లి,ఏప్రిల్ 12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన



బత్తిని లక్ష్మణ్ యాదవ్ నియమితులయ్యారు.ఈ మేరకు జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.జిల్లాలో యాదవులను మమేకం చేస్తూ సంఘం నిబద్ధతను పారదర్శకతను పాటించాలని మల్లేశం యాదవ్ సూచించారు.ఈ సందర్భంగా నూతన జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని యాదవుల సంక్షేమానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు.యాదవుల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామన్నారు.తనపై నమ్మకతో ఇచ్చినటువంటి బాధ్యతను నిర్వర్తిస్తానని ధీమ్మా వ్యక్తం చేశారు.తనను నియమించిన జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్ కు,తన నియామకానికి సహకరించిన అఖిల భారత మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ సందవేన రాజేందర్ యాదవ్,గొర్రెల పెంపకదారులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా సొసైటీ మాజీ చర్మెన్ తడబోయిన ఓదెల్ యాదవ్,అఖిలభారత యాదవ మహాసభ యువత ప్రదాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ లకు నూతన జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి
### - రామగుండం సీపీ ఎం.శ్రీనివాస్



పెద్దపల్లి,ఏప్రిల్ 12:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి,కల్తీ కల్లు వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రూపొందిన వాల్ పోస్టర్ ను శుక్రవారం సీపీ శ్రీనివాస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం సీపీ మాట్లాడుతూ గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని,గంజాయి,మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి,మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని,గంజాయి రహిత కమిషనరేట్ కోసం అధికారులు,సిబ్బంది కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు,సీసీ ఆర్బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ చొరవతో గుల్లకోట కు
## రెండు బోర్లు మంజూరు



ఎండపల్లి : ఏప్రిల్ 12 ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో తాగు నీటి ఎద్దడి కారణంగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తో ఈరోజు పుట్టమన్ను బోరు పక్కకు బోరు పాయింట్ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గుల్లకోట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూసారపు భూమయ్య గొల్లపెల్లి శంకరయ్య గోనె సంతోష్ గోనె సురేష్ కడమండ ప్రేమ్ కుమార్ బిసగోని శ్రీనివాస్ గుండ మహేష్ తదితరులు పాల్గొన్నారు

### రిటైర్మెంట్ వయసు పై వస్తున్న వార్తలపై
## ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి
### - టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

మెట్ పల్లి ఏప్రిల్12(ప్రజాకలం ప్రతినిధి): ఉద్యోగుల వయసు 61 సం. లేదా 33 సంవత్సరాల సర్వీసు పూర్తైతే రిటైర్మెంట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లుగా కొన్ని పత్రికలు, టివి చానల్స్ లో వైరల్ అవుతున్న వార్త పై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి తీరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భుమేష్వర్ డిమాండ్ చేశారు.ఈ వార్తపై సాధారణ పరిపాలనా శాఖ, ఆర్థిక శాఖ అధికారులను సంప్రదించగా తమకు తెలియదని అంటున్నారు. పార్లమెంటు ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉన్న సందర్భంలో విధాన పరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం మంత్రివర్గానికి గానీ అధికారులకు గానీ లేదని చెప్తున్నారు. ఇటువంటి గాలి వార్తలను ప్రచారంలో పెట్టి ఉద్యోగులను గందరగోళంలోకి నెట్టి ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఆలోచనతో ఎవరైనా చేస్తున్నారేమో అనే సందేహం కలుగుతున్నది. నిజంగానే అటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉంటే దానిని టిఎస్ యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. సర్వీసును 33 సంవత్సరాలకు పరిమితం చేయటం సమంజసం కాదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై వివరణ ఇవ్వాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తున్నదని తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేష్వర్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.

## నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన

పాలేరు ఏప్రిల్ 12(ప్రజా కలం న్యూస్) తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ



ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10గంటలకు తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయిపేటలో జరిగే శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టా మహెూత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 01.00గంట వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మధ్యాహ్నం 03.30గంటల నుంచి సాయంత్రం 06.00గంటల వరకు కొత్తగూడెం విద్యానగర్ లోని క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపుకై ఇంటింటా ప్రచారం



వనపర్తి జిల్లా ప్రతినిధి / ఏప్రిల్ 12/ ప్రజా కలం న్యూస్ : శుక్రవారం శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి పల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భారత ప్రసాద్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.ప్రచారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి యువ నాయకుడు పోతుగంటి భరత్ ప్రసాద్ కు అందరూ మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఉందని. ప్రధానమంత్రిగా మూడవసారి నరేంద్ర మోడీ కి అవకాశం ఇవ్వాలంటే నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని ప్రజలందరూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలబడి. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో భరత్ ప్రసాద్ ను గెలిపించాలని.మోడీ ఆశీస్సులతో నాగర్ కర్నూల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఐటీ సెల్ కన్వీనర్ విరాట్ బూత్ అధ్యక్షులు చరణ్ హరీష్ వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## భరత్ ప్రసాద్ కు వనపర్తి మండలంలో భారీ మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలి



వనపర్తి జిల్లా ప్రతినిధి / ఏప్రిల్ 12/ ప్రజా కలం న్యూస్ :
బిజెపి రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, మున్నూరు రవీందర్,ఈరోజు వనపర్తి రూరల్ మండలం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు సంద వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపు కొరకై ప్రతి ఒక్క బూతు కార్యకర్త బూత్ కమిటీ అధ్యక్షుడు రాబోయే 30 రోజులలో కార్యక్షేత్రంలో ఉంటూ వారి వారికి కేటాయించిన బూత్ లలో ప్రతి ఇంటిని, ప్రతి ఓటరును మూడు పర్యాయాలు కలిసేలా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను దేశ అభివృద్ధిని వివరిస్తూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలిచి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థిని గెలిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు, మండల నాయకులు చిన్నయ్య యాదవ్ లక్ష్మీకాంతరెడ్డి శ్రీనివాసులు సుదర్శన్ వెంకటేష్ అంజి శ్రీనివాస్ గౌడ్ రాజేందర్ జైపాల్ రెడ్డి మధు రెడ్డి కుమార్ నవీన్ రాము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు న్యాయం చేస్తాం: డా. యాదవ రెడ్డి

గజ్వేల్: 12 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం అర్హులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని, ఎంపీ ఎన్నికల అనంతరం తప్పకుండా అర్హులకు డబుల్ బెడ్ రూంలు ఇవ్వడం జరుగుతుందని, ఎవరో చెప్పిన మాటలు వినకుండా కొన్ని రోజులు సంయమనం పాటించాలని డబుల్ బెడ్ రూంలో మల్లన్న సాగర్ ముంపు ప్రాంతాల వారు నివాసుస్తున్నారని వారికి నచ్చచెప్పి, వారికి కూడా న్యాయం అందించి లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని, ఆ బాధ్యత మాది అని భరోసా ఇచ్చారు. ఎవ్వరూ కూడా ఆందోళన చెందవద్దని తెలిపారు. వీరితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ జాక్కియుద్దీన్, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, మెటయ్య పాల్గొన్నారు



## మధిర ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

- ఏప్రిల్ 18 వరకు జీతాలు చెల్లించకపోతే సమ్మె చేస్తాం
- ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు వెల్లడి




మధిర ఏప్రిల్ 12 ( ప్రజా కలం ప్రతినిధి ) మధిర ప్రభుత్వ ప్రధాన హాస్పిటల్ పనిచేస్తున్న పేషంట్ కేర్, సెక్యూరిటీ, మరియు పారిశుద్ధ్య కార్మికులకు 8 నెలల పెండింగ్ వేతనాన్ని ఈనెల 18వ తేదీ వరకు జీతాలు చెల్లించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తెలియజేశారు. శుక్రవారం మధిర మెడికల్ ఆఫీసర్ కు కార్మికులతో కలిసి సమ్మె నోటీసుని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైద్య విధాన పరిషత్తుకు అనుసంధానంగా ఉన్న అన్ని ప్రభుత్వ హాస్పటలలో పనిచేసే పేషెంట్ కేర్ , సెక్యూరిటీ, పారిశుద్ధ కార్మికులకు ఏఐటీయూసీ చేసిన పోరాటం ఫలితంగానే జీతాలు అందాయన్నారు. అందులో భాగంగానే ఖమ్మం జిల్లాలో ఉన్న మాతా శిశు హాస్పిటల్ , నేలకొండపల్లి తిరుమలయపాలెం కల్లూరు ,పెనుబల్లి, సత్తుపల్లి తదితర హాస్పటల్లో పనిచేస్తున్న సిబ్బందికి వారం రోజుల క్రితమే జీతాలు అందాయన్నారు. కానీ జిల్లా అధికారులు చేసిన నిర్లక్ష్యం కారణంగా ఎనిమిది నెలల కాలమైనా ఇంతవరకు వారికి ఒక్కసారి కూడా జీతఅంద లేదన్నారు. చిన్న ఉద్యోగులని 10 నుండి 12,000 మాత్రమే వారికి వస్తాయని అధికారులకు కాంట్రాక్టర్లకు అందరికీ తెలిసిన నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. క్రిస్టియన్ల పండగ క్రిస్టమస్, హిందువుల పెద్ద పండగ అయినా సంక్రాంతి , ముస్లింల పండగ అయినా రంజాన్ కూడా చేసుకోలేని స్థితిలో వారు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈనెల 18వ తేదీ లోపు వారికి రావలసిన మొత్తం జీతాన్ని విడుదల చేయాలన్నారు. లేనియెడల తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుండి నిరవధిక సమ్మెను నిర్వహించి ఉన్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకూరి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు యంగల ఆనందరావు , వర్కర్లు రాజు , కుమారు మదన్, శాంతి , నుహాసిని పవిత్ర రాజశేఖర్ నరసింహారావు శ్రావణి రాణి లక్ష్మణ్ విశ్రాంతి తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతిని వాడవాడిలా నిర్వహించాలి

మధిర ఏప్రిల్ 12 ( ప్రజా కలం ప్రతినిధి ) భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను పల్లెల్లో పట్టణాల్లో ప్రతి వాడలో ఘనంగా నిర్వహించాలని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ పిలుపునిచ్చారు శుక్రవారం మధిర లో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల కు అంబేద్కర్ ఫోటోలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రతిన బూనాలని అంబేద్కర్ ప్రజాస్వామ్య వాదులకు లింగాల రవికుమార్ విజ్ఞప్తి చేశారు సభలు సేవా కార్యక్రమాలను విరివిగా నిర్వహించాలని కోరారు సాంఘిక అసమానతలకు అంటరానితనానికికారణమైన కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించిన గొప్ప మానవతావాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నవభారత రాజ్యాంగం ద్వారా దేశ ప్రజల హక్కులు అభివృద్ధికై కృషి చేసిన గొప్ప దేశభక్తుడు అంబేద్కర్ అని లింగాల రవికుమార్ కొనియాడారు మహిళా హక్కులకై కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవిని త్యాగం చేశారని ఆర్థిక న్యాయ శాస్త్ర కోవిదుడుగా గొప్ప పరిపాలన మరియు దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు వేశారని లింగాల తెలిపారు కార్మికుల హక్కులకు సంక్షేమానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని రవికుమార్ అన్నారు సామాజి కంగా ఆర్థికంగా అణిచివేయబడిన బడుగు బలహీన వర్గాలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు సాధించి వారి అభివృద్ధికి పాటుపడ్డారని లింగాల తెలిపారు. రిజర్వేషన్ల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ తమ కుటుంబాల అభివృద్ధి కోసమే పరిమితం కాకుండా ఇంకా అభివృద్ధికి నోచుకోని దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు చేయూతనివ్వాలనిఅంబేద్కర్ నొక్కి చెప్పారని లింగాల అన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధిని



చైతన్యాన్ని అందుకున్నప్పుడే మన దేశం అభివృద్ధి చెందుతుందని లింగాల రవికుమార్ అన్నారు. దేశంలో పేదరికం నిరుద్యోగం అవనీతిని పూర్తిగా నిర్మూలించాలని భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య విలువలకు సిద్ధాంతాలకు కట్టుబడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పాలన సాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లింగాల రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి కూలీల హక్కులకై పోరాడుదాం

- రోజుకు 600 రూపాయలు ఇవ్వాలి - 200 రోజులు పని దినాలు కల్పించాలి




పాలేరు ఏప్రిల్ 12(ప్రజా కలం న్యూస్) తిరుమల పాలెం మండల పరిధిలోని శనివారం హస్నాబాద్ గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి ప్రతి ఒక్కరు హక్కులకై పోరాడాలని సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకుడు బందెల వెంకయ్య, (ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్ )ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు శుక్రవారం జరిగిన ఉపాధి హామీ కూలీల సమస్యలపై జరిగిన జనరల్ బాడీ లో అన్నారు. ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని. ఈ వేసవికాలంలో మంచినీటి సరఫరా ఏర్పాటు చేయాలని. మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు. నిమ్మరసం. మెడికల్ కిట్లు. పని ప్రదేశంలో టెంట్లు వేసి పని చేయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని. దూర ప్రాంతాలకు పనికి వెళ్తే రవాణా ఖర్చులు భరించాలని. పనిలో గాయపడ్డ వాళ్లకు వైద్య ఖర్చులు రోజువారి మాస్టర్లు వేయాలని. 100 నుండి 200 రోజులు ప్రతి ఒక్కరికి పని దినాలు కల్పించాలని. ప్రమాదంలో గాయపడిన ,మరణించిన వారి కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని. కుటుంబాలో ఒకరికి ఉద్యోగ. లైఫ్ ఇన్సూరెన్స్ అవకాశాలు కల్పించాలని. కొలతలు లేకుండా వేతనం చెల్లించాలని. పెండింగ్ లో ఉన్న కూలీ వేతనాలు చెల్లించాలని. చిన్నపిల్లలకు హాయాలను నియమించాలని . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేశాడని మళ్లీ అధికారంలోకి రావడానికి బిజెపి ప్రభుత్వం తప్పుడు పద్ధతులు అనుసరిస్తుందని వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించి లౌకిక పార్టీలను ఓట్లేయాలని. ఉపాధి హామీ కూలీలకు పెంచిన వేతనం తక్షణ మే అమలు చేయాలని బందెల వెంకయ్య. తిమ్మి డి హనుమంతరావులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పై సమస్యలు మొత్తం పరిష్కారం కావాలంటే ఉపాధి హక్కుల కోసం పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు.( ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్ )జిల్లా నాయకుడు పసలాది వెంకన్న. కొత్తపల్లి వెంకటరెడ్డి. తండ అంజయ్య. నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. నా రెడ్డి పాపిరెడ్డి. నారెడ్డి నరసింహారెడ్డి. పసలాది అరుణ. లక్ష్మి. బూబమ్మ వీరస్వామి. మాగి నాగయ్య. బెల్లం శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మాలదారులకు భిక్ష ఎర్పాటు చేసిన ముస్లిం సోదరులు ముఖిద్, వహీద్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 12 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు గండిమాసానిపేట్ లో శుక్రవారం హనుమాన్ స్వాములకు గ్రామానికి చెందిన మైనారిటీ సోదరులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ వహీద్, కిసాన్ ఆగ్రోస్ పర్టీలైజర్ దుకాణం యజమాని అబ్దుల్ ముఖిద్ లు మాట్లాడుతూ భిన్నత్వం లో ఏకత్వం మన దేశ విశిష్టతని, హిందూ ముస్లిం భాయి భాయి అన్నట్లుగా కులమతాలకతీతంగా కలిసి జీవించాలని వారు ఆకాంక్షించారు. వీరు హనుమాన్ మాల ధారణ స్వాములకు తమ తరపున భిక్ష (



భోజనం) ఏర్పాటు చేసి మత సామరస్యం చాటుకున్నారు. తమకు బిక్ష ఏర్పాటు చేసిన మైనారిటీ సోదరులకు హనుమాన్ మాలదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## న్యాయమూర్తి మండా వెంకటేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి.



ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 12 భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి శుక్రువారం ఉదయం తెలంగాణ దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ న్యాయమూర్తి మండా వెంకటేశ్వరరావుని భద్రాచలంలోని వారి నివాసంలో పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. న్యాయమూర్తి మండా వెంకటేశ్వరరావు భద్రాచలంలో ఎవరికి పరిచయం అవసరం లేని సుపరిచిత వ్యక్తి అని అంతేకాకుండా ఆయనకు చిన్నతనం నుంచి కూడా చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ ఉండేది. ఎంతో కష్టపడి చదువుకొని న్యాయమూర్తిగా ఎదిగినందుకు భద్రాచల వాసులందరూఎంతగానో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వలసజీవి నేత శాంతన్నకు భూమిపుత్రుల నివాళి

ఆర్మూర్:(ప్రజా కలం ప్రతినిధి)ఏప్రిల్ 12

ముంబై బహుజన నేత దివంగత కూన శాంతరావుకు చేతులేత్తి జైభీం నీలీ సలాం అంటూ తెలంగాణ భూమిపుత్రులు ఘనంగా నివాళి అర్పించారు. శు



క్రవారం సాయంత్రం శాంతన్న జిల్లా నిజామాబాద్ ఆర్మూర్ లోని జీరాయత్ నగర్ గ్రీన్ హౌస్ వద్ద శాంతన్న అభిమాన బృందం అధ్వర్యంలో సంతాప సభ జరిగింది. శాంతన్న ముంబై నగరంలో ఆదివారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం బహుజన లోకానికి విదితమే. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రముఖ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల భూమిపుత్రులైన ప్రతినిధులు హజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో పుట్టి, ఫూలే షాహు అంబేద్కర్ల మహారాష్ట్ర గడ్డకు పొట్ట కూటికి వెళ్ళి, కుటుంబ జీవితం జీవిస్తూ మహనీయుల సిద్ధాంతాన్ని ప్రచారం చేయడంతోనే శాంతన్న జీవితం ధన్యమైందని మేధావులు కొనియాడారు. ఇందులో ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ముగా ప్రభాకర్, షెట్ పెల్లి నారాయణ, మాసం రాజన్న కాపు, అంగులి మాలజీ, మామిడి రాజు, అంసా రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్, టీచర్ పింజ బొజన్న,జంగం అశోక్,కొక్కెర భూమన్న, మార్ల ప్రభాకర్, పింజ భూమన్న, సొంగలి గోవర్ధన్, సుందర్,ప్రానిల్ కుమార్,పింజ నారాయణ, కూన రాజేందర్, విశ్వకవి కవిరాజా, ముంబై పాస్టర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.సభకు వ్యాఖ్యాతగా డి.ఎల్ మాలజీ వహించారు.



## ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీల ఎంపిక

ఎల్లారెడ్డి ఏప్రిల్ 12 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వార్డుల వారీగా కమిటీలను ఏర్పాటు చేసినట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా, పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వార్డు కమిటీలను ఎంపిక చేశామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన నూతన వార్డు కమిటీ పాలకవర్గ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీలో ముసలం



## - ప్రస్తుత కమిటీలను మార్చి నూతన కమిటీలను ఏర్పాటు చేయాలి
## - బిఆర్ఎస్ పార్టీ నాయకులు గల్వ సందీప్ రెడ్డి, సుంచనకోట మహేష్

దుబ్బాక / రాయపోల్
ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 12.

సాధారణ శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారం కోల్పోయిన, బీఆర్ఎస్ దుబ్బాకలో మాత్రం 54 వేల మెజార్టీతో గెలుపొందింది. కాగా ఎన్నికలు గడిచి మూడు నెలలు గడవకముందే పార్టీలో ముసలం మొదలైంది. సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న మండల నాయకులు, కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండానే కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సమంజసమని రాయపోల్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు గల్వ సందీప్ రెడ్డి, చుంచనకోట మహేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఏ కార్యక్రమం జరిగిన సమాచారం కార్యకర్తలకు ఇవ్వడం లేదని, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండలంలో పర్యటించిన సమాచారం లేకపోవడం కార్యకర్తలలో ఆందోళన కలిగిస్తుందన్నారు.

సుదీర్ఘకాలంగా పార్టీలో పనిచేస్తున్న వారికి అవకాశాలు రావడంలేదని, పదవులు ఉన్నవారే మళ్లీ మళ్లీ పొందుతూ పార్టీ కోసం శ్రమిస్తున్న వారికి అవకాశం దక్కకుండా చేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలే పట్టుకొమ్మలని కార్యకర్తలు లేనిది ఏ పార్టీ మనుగడ సాధించలేదన్నారు. ఇప్పటికైనా పార్టీలో సుదీర్ఘకాలంగా కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి వారికి తగిన అవకాశాలను కల్పించాలన్నారు. క్రమశిక్షణతో సుదీర్ఘంగా పనిచేస్తున్న కార్యకర్తలకు సరైన గుర్తింపు రాకుండా కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్నారని, వారి కారణంగా పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంటే కార్యకర్తలను సమన్వయం చేస్తూ దిశా నిర్దేశం చేస్తూ పార్టీని బలోపేతం చేసే నాయకులు కరవయ్యారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కార్యకర్తలు అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పని చేయాలంటే పార్టీలో అసమ్మతి లేకుండా సమన్వయం పార్లమెంట్ ఎన్నికల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రాబోతున్నాయి కాబట్టి పార్టీ బలోపేతం కోసం అధిష్టానం దిద్దుబాటు చర్యలు గ్రామస్థాయి నుంచి నూతన కమిటీలను ఎన్నుకొని కష్టపడే కార్యకర్తలను గుర్తించి పార్టీ పదవులలో అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. రాయపోల్ మండలం బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న పరిస్థితులపై జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రస్తుతం ఉన్న గ్రామ కమిటీలు మండల కమిటీలను మార్పులు చేసి నూతన కమిటీలు ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇషాక్, నవీన్ స్వామి, నాగరాజు, సందీప్, భాను, రవి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన సదస్సు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 12 ప్రజాకలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని కేజీబీవీలో ఆర్ టి ఐ ప్రతినిధులు శుక్రవారం సమాచార హక్కు చట్టం 2005పై విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాస్టల్ ఇన్చార్జ్ శ్వేతా



అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా రాష్ట్ర డైరెక్టర్ యం.ఏ. సలీం. పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సహా చట్టం 2005, విద్య హక్కు చట్టం పైన తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు అడుగుతున్న వివిధ చట్టాలపై వారు కోరిన సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పలహాదారుడు మదర్ పాషా, డివిజన్ అధ్యక్షులు ఎండి ఇంతియాజ్, లింగంపేట మండల్ అధ్యక్షులు ప్రభాకర్, ఎల్లారెడ్డి డివిజన్ జనరల్ సెక్రెటరీ ముజీబ్ ఉర్ రెహమాన పాఠశాల విద్యార్థులు పాల్గన్నారు.

## మౌలాన్ ఖేడ్ గ్రామంలో ఘనంగా బోనాల జాతర

ఎల్లారెడ్డి ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని మౌలాన్ ఖేడ్ గ్రామంలో శుక్రవారం నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మ, పాపమ్మ, పెద్దమ్మ,



దుర్గమ్మ, కాటమయ్య, లక్ష్మమ్మ అమ్మవార్లకు గ్రామస్తులు పెద్ద ఎత్తున బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ తమ ఇళ్ల నుండి మహిళలు అందంగా అలంకరించిన బోనాలను ఎత్తుకొని బ్యాండు చప్పుళ్ల మధ్య, శివసత్తుల నృత్యాల తో అమ్మవార్ల ఆలయాలకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం ఆలయాల చుట్టూ బోనాలు ఎత్తుకొని ప్రదక్షిణ నిర్వహించి, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పెద్దలు పలువురు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అమ్మవార్లకు బోనాలు తీయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పాడిపంట సమృద్ధిగా పండాలని, గ్రామంలోని ప్రజలను చల్లగా చూడాలని అమ్మవార్లను మొక్కుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాశీరాం, యాదయ్య, లక్ష్మయ్య, గంగారాం, గ్రామస్తులు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

### - ఆర్థిక సహాయం, బియ్యం, వంట సామాగ్రి అందజేత





ఎల్లారెడ్డి (లింగంపేట) ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలంలోని కొండాపూర్ తండాలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న స్థానిక మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శుక్రవారం బాధితులను పరామర్శించారు. కొండాపూర్ తండాలో సంఘటన స్థలానికి వెళ్లి పూర్తిగా దగ్ధం అయిన మంజా గులాబ్ సింగ్, మంజా పర్తాల్, మంజా బధ్య ల కాలిపోయిన గుడిసెలను పరిశీలించి, బాధితులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం వారికి ఆర్థిక సహాయం తోపాటు బియ్యం, వంట సరుకులు అందించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపీపీ సాయిలు, ఎంపీటీసీ గన్య నాయక్, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, నర్సింలు, ఎంపీటీసీలు సర్వన్, సురేందర్, సర్పంచ్ సత్యం, మహిపాల్ రెడ్డి, మనోహర్, పర్వయ్య తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జేసీ చంద్రమోహన్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం కామారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రమోహన్ పరిశీలించారు. మండలంలోని అడివి లింగాల, గండిమాసానిపేట, ఎల్లారెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎలక్ట్రికల్ కాంటాలను, వడ్ల తేమ శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో రైతుల, హమాలీల కోసం సెంటర్ల వద్ద తాగునీటిని కంపల్సరీ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే లారీల ట్రాన్స్పోర్ట్ విషయంలో ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే డిప్యూటీ తాసిల్దార్ ను కలవాలని సెంటర్ ఇన్చార్జ్ లకు ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాలలో లారీలను నిలిపివేయకూడదని, కాంటా తొందరగా చేసి పంపాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఎల్లారెడ్డి సొసైటీ సీఈఓ విశ్వనాథం, డిటి సురేష్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు, రైతులు ఉన్నారు.



## జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా షోటోఖాన్ పోటీలు



గజ్వేల్:12 ఏప్రిల్ 2024
( ప్రజా కలం ప్రతినిధి )

జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా షోటోకాన్ సిద్దిపేట జిల్లా వారి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణం లో శుక్రవారం చాకలి ఐలమ్మ కమ్యూనిటీ హాలు లో కరాటే బెల్ట్ ఎగ్జామ్ మరియు కరాటే పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, గజ్వేల్ మరియు జగదేవపూర్ నుండి దాదాపు 130 మంది కరాటే చిన్నారులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంసపత్రాలు మరియు బెల్ట్ లు పొందారు అని ఈ కార్యక్రమ నిర్వాహకులు సిద్దిపేట జిల్లా చీఫ్ రాచకొండ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గజ్వేల్ సిఐ సైదా మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ అలవడుతుందని, అందులో ఉన్న టెక్నిక్స్ సాధన చేయడం ద్వారా ముఖ్యంగా అమ్మాయిలు తన స్వీయ రక్షణ కోసం ఈ కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ కరాటే విద్య నేర్చుకోవాలి. ఇంత చిన్న వయసులో చిన్నారులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలను చూసి ఎంతో అబ్బురపడ్డారు. వారు కరాటే మాస్టర్ ఆంజనేయులును అభినందించారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, బొగ్గుల చందర్, నర్సింలు మరియు సీనియర్ కరాటే మాస్టర్స్ గోవింద్, లక్ష్మణ్, సిద్దిపేట జోనల్ చీఫ్ భాగ్యరాజు, సీనియర్ కరాటే మాస్టర్ పవన్ కళ్యాణ్, ప్రవళిక, రాజు, ఎల్లేశ్, ప్రవీణ్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బీసీ బిడ్డను గెలుపించుకుందాం-నాగులగారి మల్లేశం గౌడ్



మెదక్ ఏప్రిల్ 12(ప్రజాకలం ప్రతినిధి) బీసీ బిడ్డ నీలం మధును పార్లమెంట్ కు పంపే అవకాశం మనకు దక్కింది,మన గల్లీ సమస్యను ఢిల్లీలో వినిపించేల భారీ మెజార్టీతో నీలం మధుని గెలిపించుకొని మన సత్తా చాటుకుందాం అన్ని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్,పార్టీ సీనియర్ నేతలు దేవన్నగారి శేఖర్, మహేశ్వర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం కొల్చారం మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నర్సాపూర్ పట్టణంలో నిర్వహిస్తున్న పార్లమెంట్ సన్నాహక సమావేశానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్, దేవన్నగారి శేఖర్,మహేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ అత్యధిక శాతం బీసీ ఓటర్లు ఉన్న మెదక్ పార్లమెంటు స్తానం నుంచి బీసీ బిడ్డకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని,ఈ అవకాశన్నీ మనమందరం సద్వినియోగం చేసుకొని నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మన్నె శ్రీనివాస్,రామ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు సయ్యద్ అక్రమ్,మధుసూదన్ రెడ్డి,గోవర్ధన్, ఆశన్నగారి శ్రీశైలం,బాలరాజు,గొండ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారి పై కేసు నమోదు

### - ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్, సేల్ డీడ్ పత్రాల స్వాధీనం

ఎల్లారెడ్డి ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన వడ్డీ వ్యాపారి రాచకొండ రామకృష్ణ పై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్క సమాచారం మేరకు రామకృష్ణ ఇంటి పై దాడి చేశామన్నారు. ఈ దాడిలో వడ్డీ వ్యాపారి రామకృష్ణ దగ్గర నుండి 15 ఖాళీ చెక్కులు, ఒక ఖాళీ ప్రామిసరి నోట్, ఒక సేల్ డీడ్ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. చట్టానికి విరుద్ధంగా వడ్డీ వ్యాపారం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం



ఎల్లారెడ్డి ఏప్రిల్ 12 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బుక్క శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా మజ్జిగ పంపిణీ

గజ్వేల్:12 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )



గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బుక్క శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం గజ్వేల్ లోని స్థానిక ఇంద్ర పార్క్ చౌరస్తా వద్ద కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, ఇటిక్యాల తాజా మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారవేత్త సమాజ సేవకుడు బుక్క శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని వారు నిండు నూరేళ్ళు ఆనందంగా ఉండాలని ముక్కోటి దేవతలను వేడుకోవడం జరిగిందని అన్నారు

## గంజాయి సేవిస్తు 4 యువకులు అరెస్ట్

మెదక్ ఏప్రిల్ 12(ప్రజాకలం ప్రతినిధి)కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి చౌరస్తా సమీపంలో పంట పొలాలలో గంజాయి సేవిస్తున్న నలుగురు యువకులను శు



క్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేయుగా మెదక్ మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు, కొల్చారం మండలం అప్పజీపల్లి గ్రామానికి చెందిన ఒక యువకుడు, పతంజలి పల్లి గ్రామానికి చెందిన ఒక యువకుడు పట్టుబడ్డారు. వీరభద్ర అనే యువకుడి నుండి నాలుగు సెల్ ఫోన్లు, గంజాయి ప్యాకెట్లు, మద్యం సీసాలు, ఒక పల్సర్ బైక్? స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వీరిని అరెస్టు చేసి కొల్చారం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# నయిమ్ కేసు... డైరీలో ఏముంది...



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో పేరు మోసిన గ్యాంగ్‌స్టర్ నయాం అనుచరుడు బాలన్న మర్డర్ కేసు మిస్టరీగా మారింది. కొత్త కొత్త కోణాలు వెలుగులోకొస్తున్నాయి. నయాం కేసు రీఓపెన్ చేయాలని డిమాండ్లు తెరపైకి రావడం, ఆ వెంటనే బాలన్న హత్యకు గురికావడంతో అనుమానాలు రేకెత్తుతున్నాయి. కొడుకు నిజంగానే డ్రగ్స్‌కి బానిసై బాలన్నను హత్య చేశాడా? లేక కొడుకుతో ఎవరైనా హత్య చేయించారా? నయాం రైట్ హ్యాండ్‌గా ఉన్న బాలన్న మర్డర్ వెనుక అసలేం జరిగింది? నయాం క్లోజ్ ఫ్రెండ్ బాలన్న మర్డర్ కేసులో కొత్త కోణాలు వెలుగులో కొస్తున్నాయి. నయాం కేసు రీఓపెన్ చేయాలంటూ పొలిటికల్ తెరపై డిమాండ్లు ఎక్కువవుతున్న నేపథ్యంలో నయాం రైట్ హ్యాండ్ బాలన్న, తన కొడుకు అనురాగ్ చేతిలో అతికిరాతకంగా హత్యకు గురికావడం హాట్ టాపిక్‌గా మారింది. మరెన్నో అనుమానాలకు దారి తీస్తోంది. అనురాగ్‌ను పావుగా వాడుకుని బాలన్నను కావాలనే హత్య చేయించారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అనురాగ్ డ్రగ్స్ తీసుకుని క్షణికావేశంలో చేసిన హత్య కాదు కావాలనే పథకం ప్రకారం తండ్రిని చంపాడన్న కొశ్చన్స్ తెరపైకొస్తున్నాయి. మాజీ నక్సలైట్ బాలన్న.. నయాం హయాంలో చెలరేగిపోయాడు. ఇష్టానుసారంగా వ్యవహరించారు. నయాంని కలవాలంటే ఫస్ట్ బాలన్నను కలవాల్సిన పరిస్థితి ఉండేది. అలాగే నయాంకి సంబంధించిన ప్రతి విషయం బాలన్నకి తెలుసు. నయాం అక్రమాల్లో కీలక పాత్ర పోషించాడు బాలన్న. నయాంకి నమ్మినబంటుగా ఉంటూ బాగానే ఆస్తులు వెనకేసుకున్నాడు. నయాం అక్రమాల దగ్గర్నుంచి ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో అన్నీ బాలన్నకు తెలుసు. నయాం ఆర్థిక లావాదేవీలన్నీ బాలన్నే చూసుకునేవాడు. అయితే నయాం 2016లో చనిపోయిన తర్వాత మూడేళ్లపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన బాలన్న ఆ తర్వాత బయటకొచ్చి చాలా సైలెంట్ అయిపోయాడు. తనకున్న వ్యాపారాలు చూసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే నయాం కేసు రీఓపెన్ చేయాలంటూ ఇటీవల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో నయాం కేసులో అవకతవకలు జరిగాయని నయాం అక్రమాస్తుల్నీ బయటపెట్టాలని, నయాంకి సహకరించిన వారిని కనిపెట్టాలని డిమాండ్ చేశారు. అలా నయాం డైరీ ఓపెన్ చేయాలంటూ పొలిటికల్ రచ్చ మొదలైందో లేదో బాలన్న చనిపోవడం వలు అనుమానాలకు కారణమవుతోంది. నయాం కేసు రీఓపెన్ చేస్తే ఫస్ట్ విచారించేది బాలన్ననే అని భావించిన కొందరు, ఆయన హత్యకు ప్లాన్ చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాలన్న అప్రూవర్‌గా మారి తమ పేర్లు ఎక్కడ బయట పెడతాడోనని డ్రగ్స్‌కు బానిసైన కొడుకును పావుగా వాడుకుని మర్డర్ చేయించారా అన్న కోణాలు తెరపైకొస్తున్నాయి. ఒకవేళ ప్లానింగ్ ప్రకారమే మర్డర్ జరిగి ఉంటే దీని వెనుక ఎవరున్నట్లు? అన్న ప్రశ్నలు తలెత్తున్నాయి. మరోవైపు బాలన్నపై ఇప్పటికే 35కు పైగా మర్డర్ కేసులున్నట్లు గుర్తించిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అన్ని కోణాల్లోనూ విచారణ సాగిస్తున్నారు. అనురాగ్‌పై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. దీంతో మరికొన్ని రోజుల్లో బాలన్న మర్డర్‌పై ఓ క్లారిటీ వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# 20 తర్వాత ఇంటర్ ఫలితాలు



హైదరాబాద్ : తెలంగాణ ఇంటర్ ఫలితాలపై అప్డేట్ వచ్చింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి ఏప్రిల్ 20లోగావిడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తైందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 29 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలను నిర్వహించారు. ఫలితాల కోసం 9 లక్షల మంది ఇంటర్ విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. పరీక్ష ఫలితాల సాంకేతిక అంశాలపై అధికారులు దృష్టిపెట్టారు. దీనికి వారం రోజుల సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. పరీక్ష రాసిన విద్యార్థులు, రాయనివాళ్లు, మాల్ ప్రాక్టీసుకు పాల్పడిన వాళ్ల సమాచారం నమోదు చేస్తారు. దీంతో పాటు వాల్యూయేషన్‌లో వచ్చిన మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. మార్కులు ఆన్ లైన్ లో నమోదు అనంతరం...ఓఎంఆర్ షీటు కోడ్ డీకోడ్ చేసి ఫలితాలు సక్రమంగా ఉన్నాయో లేదో అధికారులు ఒకటి రెండు సార్లు చెక్ చేస్తారు. ఈ ప్రక్రియ ముగియగానే ఫలితాలను ప్రకటిస్తారు. ఈ ప్రక్రియ మొత్తం ఏప్రిల్ 21 నాటికి ముగించాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ఉగాది తర్వాత ఇంటర్ ఫలితాల ప్రకటన తేదీపై స్పష్టత ఇవ్వనున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఫలితాలను అధికారులే ప్రకటించనున్నారు.

తెలంగాణ ఇంటర్ ఫలితాలు 2024 ఎలా చెక్ చేసుకోవాలి?

1 : టీఎస్ ఇంటర్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ పై క్లిక్ చేయండి.

2 : హోమ్‌పేజీలో 'లింక్‌పై క్లిక్ చేయండి.

3 : విద్యార్థి హాల్ టికెట్ నెంబర్, పుట్టిన రోజు వివరాలతో లాగిన్ చేయాలి.

4 : విద్యార్థి ఇంటర్ ఫలితాలు స్క్రీన్ పై డిస్ ప్లే అవుతాయి.

5 : ఫలితాలను చెక్ చేసుకుని, డౌన్‌లోడ్ చేసుకోండి. భవిష్యత్తు అవసరాల కోసం ప్రింటవుట్ తీసుకోండి.

టీఎస్ టెన్త్ ఫలితాలు

ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఈసారి టీఎస్ పదో తరగతి ఫలితాలు కాస్త ముందుగానే రానున్నాయి. ఈ నెల 11వ తేదీతో స్పాట్ వాల్యూయేషన్ పూర్తి కానుండగా?. ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది. ఆ దిశగానే అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఏడాదితో పోల్చితే ఈసారి పరీక్షలు తొందరగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. గతేడాది ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు పరీక్షలు జరగాయి. ఫలితాలను మే 10న ప్రకటించారు. అయితే ఈసారి మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు పూర్తైన 25 నుంచి 30 రోజుల వ్యవధిలోనే ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది. దీన్ని బట్టి చూస్తే ఏప్రిల్ చివరి వారంలోనే తెలంగాణ పదో తరగతి ఫలితాలు విడుదలయ్యే అవకాశం ఉంది. వివరాలు కంప్యూటరీకరణ ఆలస్యం అయితే మే తొలి వారంలో ఫలితాలు ప్రకటించే ఛాన్స్ ఉంటుంది

# 21 ఏళ్ల తర్వాత రామాలయం పున: ప్రారంభం..

రాయ్ పూర్ : నక్సల్స్ ప్రభావం అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఛత్తీస్గఢ్ ఒకటి. ఇక్కడి సుక్మా జిల్లాలోని లఖాపాల్, కేరళపెండా గ్రామాల సమీపంలో 1970లో బిహారీ మహారాజు ఓ రామాలయాన్ని నిర్మించారు. అయితే గుడిలో ఎలాంటి పూజలు చేయకూడదని 2003లో నక్సల్స్ ఈ ఆలయాన్ని మూసివేశారు. దీంతో వారు బెదిరింపుల కారణంగా అప్పటి నుంచి ఇప్పటివరకూ(21ఏళ్లు) ఏ ఒక్కరూ రాముడి గుడి తలుపులను తెరిచేందుకు సాహసించలేదు. ఇదిలాఉంటే సీఆర్పీఎఫ్ 74వ బెటాలియన్ కోసం ఓ శిబిరాన్ని(లఖాపాల్ క్యాంప్) కేరళపెండా గ్రామానికి సమీపంలో గతేడాది మార్చిలో ఏర్పాటు చేశారు అధికారులు. ఈ క్రమంలో తమ గ్రామంలో ఉన్న పురాతనమైన రామాలయం గురించిన వాస్తవాలను సీఆర్పీఎఫ్ సిబ్బందికి తెలియజేశారు గ్రామస్థులు. ఇది తెలుసుకున్న రక్షణ దళం అధికారులు ఎలాగైనా ఆలయాన్ని తిరిగి తెరిపించి ఎప్పటిలాగే పూజలు జరుపుకునేలా చర్యలు తీసుకున్నారు. ఇలాగైనా మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ గ్రామప్రజలు జనజీవన స్రవంతిలో కలుస్తారని భావించారు. ఆ మేరకు తాజాగా తాళం వేసి ఉన్న మందిరం తలుపులను తెరిచి ఆలయ పరిసరాలను శుభ్రపరిచారు. అనంతరం సదరు గ్రామ ప్రజల సాయంతో సంప్రదాయబద్ధంగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఆ తర్వాత గుడిని బాధిత గ్రామ పెద్దలకు అప్పగించారుఅయితే ఆలయ నిర్మాణానికి అవసరమైన సామగ్రిని సమకూర్చేందుకు గ్రామస్థులు అప్పట్లో సుమారు 80 కిలోమీటర్ల దూరం కాలినడకన ప్రయాణించారని సీఆర్పీఎఫ్ 74వ బెటాలియన్ కమాండెంట్ హిమాన్షు పాండే తెలిపారు. ఆ సమయంలో సరైన రహదారి, రవాణా సౌకర్యాలు కూడా లేని ఈ ప్రాంతానికి పదుల కిలోమీటర్లు నడిచి ఆలయ నిర్మాణంలో భాగమైన గ్రామస్థులను మెచ్చుకున్నారు. కాగా, ఇదంతా ఆ శ్రీరాముడిపై భక్తితోనే చేశామని చెబుతున్నారు కేరళపెండా గ్రామప్రజలుఆలయాన్ని నిర్మించిన తర్వాత గ్రామస్థుల్లో చాలామంది వరకు మాంసం, మద్యానికి దూరంగా ఉన్నారట. గ్రామంలోని ప్రజలందరూ తమ మత విశ్వాసాలు, అలవాట్ల కారణంగా హింసకు ఆమడ దూరంలో ఉండేవారట. దీంతో గ్రామం నుంచి తమకు కావాల్సిన సహాయసహకారాలను పొందలేకపోయేవారు నక్సల్స్. ఇలా ప్రజల మద్దతు కరువవ్వడం వల్ల ఆగ్రహం తెచ్చుకున్న నక్సలైట్లు 2003లో గ్రామంలోనిరాముడి గుడికి తాళం వేశారు. పూజలు చేయడాన్ని నిషేధించారు. ఆలయం నిర్మించిన కొత్తలో గ్రామంలో పెద్ద ఎత్తున జాతరను కూడా నిర్వహించేవారటు ప్రజలు. ఈ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చేవారు. కానీ, నక్సల్స్ బెడద కారణంగా చివరకు ఆ జాతరకు కూడా బ్రేక్ పడిందని చెబుతున్నారు ఇక్కడి ప్రజలు. ఇక రెండు దశాబ్దాలుగా మూతపడ్డ తమ గుడిని సీఆర్పీఎఫ్ అధికారుల చొరవ చూపి తెరిపించడం వల్ల వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు కేరళపెండా గ్రామస్థులు.

# ఫోన్ ట్యాపింగ్ మావోయిస్టు డేటా మిస్

హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో విషయం వెలుగుచూస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి ప్రతిపక్ష నేతలతో పాటు ప్రముఖుల ఫోన్లను ట్యాపింగ్ చేసిందని ఆరోపణలు వస్తున్నాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై దర్యాప్తునకు ఆదేశించింది. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు డిసెంబర్ 4న కీలక డేటాను ధ్వంసం చేశారు. మొత్తం 17 కంప్యూటర్లకు చెందిన 42 హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేసి మూసీ నదిలో, అటవీ ప్రాంతంలో పడేశారు. ప్రణీత్ రావు చేసిన పనికి ఇంటెలిజెన్స్ సేకరించిన కీలక సమాచారం పోయినట్లు విచారణ అధికారులు గుర్తించారు. మావోయిస్టులకు సంబంధించిన పాత డేటా పోయినట్లు పోలీసులు గుర్తించారు. ఈ డేటా తిరిగి పొందే అవకాశం కూడా లేదని ఐటీ నిపుణులు చెబుతున్నారు. మూసీ నది నుంచి రికవరీ చేసిన హార్డ్ డిస్క్ ల నుంచి డేటా రికవరీ సాధ్యం కాదని తేల్చేశారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్వ్యవహారం అంతా జరిగినట్లు ప్రణీత్ రావు తన వాంగ్మూలంలో తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కోసం కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ టూల్స్ వాడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ల్యాబ్ డైరెక్టర్లు పాల్ రవికుమార్, బూసి , శ్రీవల్లిని విచారించే అవకాశం ఉందని సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎన్నికలు, ఉపఎన్నికల్లో ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాపింగ్ కు పాల్పడినట్లు ఇప్పటికే ఈ కేసులో అరెస్టైన నిందితులు వాంగ్మూలం ఇచ్చారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఆయన ఇంటికి సమీపంలో గెస్ట్ హౌస్ కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిసిందని విచారణలో తేలింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి సమీపంలోని ఎమ్మెల్సీ నవీన్ రావుకు చెందిన గెస్ట్ హౌజ్‌లో సోమవారం పోలీసులు సోదాలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి ఈ గెస్ట్ హౌస్ ను ప్రణీత్ రావు టీమ్ కేంద్రంగా మార్చుకుందని పోలీసులు గుర్తించారు. రేవంత్ రెడ్డి ఇంటికి అతి సమీపంలోని ఈ గెస్ట్ హౌస్ నుంచి అడిషనల్ ఎస్పీ భుజంగరావు ట్యాపింగ్ ఆపరేషన్ చేశారని తెలుస్తోంది. ఈ కేసులో నిందితుల నుంచి రాబట్టిన సమాచారంలో పోలీసులు సోదాలు చేస్తున్నారు. అయితే ప్రణీత్ రావు తరహాలో గెస్ట్ హౌజ్‌లో ఫోన్ ట్యాపింగ్ ఆధారాలన్నింటిని భుజంగరావు ముందే ధ్వంసం చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ గెస్ట్ హౌస్ వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావును విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. నవీన్ రావుతో పాటు మరో ఎమ్మెల్సీకి కూడా పోలీసులు నోటీసులు జారీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీ నవీన్ రావు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు చాలా సన్నిహితుడు. తెలంగాణ ఉద్యమం సమయం నుంచి నవీన్ రావు కేసీఆర్ తో ఉన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసుతో తనకు సంబంధం లేదని ఎమ్మెల్సీ నవీన్ రావు తెలిపారు. తనపై బురద జల్లేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తన పేరు లాగుతున్నారని ఆరోపించారు. తన గెస్ట్ హౌజ్‌లో ఎలాంటి తనిఖీలు జరగలేదన్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ నవీన్ రావు హెచ్చరించారు.

# వలస బతుకులకు వెట్టి తప్పదాయే

**బాల కార్మికులపై జాలి లేదాయే -బలపం పట్టాల్సిన చేతులతో ఇటుకలు మోస్తున్న వైనం**

**నిదురపోతున్న జిల్లా యంత్రాంగం - నిప్పుల కుంపటిలో రక్తపు చెమటలు**

**- వసతులు కల్పించని ఇటుకబట్టీల యజమాన్యం**



పెద్దపల్లి : వలస బతుకులకు వెట్టి తప్పదనుకుంటే... పోనీ బాల కార్మికులతో పనులు చేయించు కోవద్దని చట్టాలు, ప్రభుత్వం బలంగా చెపుతున్నా అధికారులు కళ్ళు మూసుకొని కార్యాలయంకు పరిమితం అవుతున్నారు. వారిపై జాలి చూపే నాథులు లేకపాయే.. బలపం పట్టాల్సిన చేతులతో ఇటుకలు మోస్తున్న వారికి చదువు లేక వారి తల్లితండ్రుల మాదిరి ఈ ఇటుక బట్టీల్లో జీవితం మగ్గిపోవలిసిందేనా... నిప్పుల కుంపటిని తలపిస్తున్న ఎండలో ఆ అమాయక కార్మికులు రక్తపు చెమటలు చిందిస్తుంటే యాజమాన్యం మాత్రం వారికి ఎలాంటి వసతులు కలిపించలేదు కదా, వారు మాత్రం ఏసీల్లో సేద తీరుతున్నారు. వివరాల్లోకి వెళ్ళితే ఈ నెల ఐదున మండలంలోని రాఘవపూర్ రంగంపల్లి మధ్యలో గల ఓ ఇటుక బట్టీలో పనులు చేస్తున్న వలస కార్మికులతో పాటు బాల కార్మికులు కూడా కనిపించారు. ఫోటోలు తీస్తుండగా పిల్లలు అక్కడి నుండి జారుకోవడం కనిపించింది కొద్దిసేపు ఆ పరిసర ప్రాంతాలను గమనించగా అక్కడ కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో పాటు ఆ నిప్పుల కుంపటి కురిపిస్తున్న ఎండలో వారు చేస్తున్న పనులు దయగలవారి ఎవరి కళ్ళు అయినా చెమర్చక తప్పదు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎండల విషయంలో తగిన సూచనలు సలహాలు అందిస్తున్న ఇక్కడ వీరికి మాత్రం ఎలాంటి వి వర్తించదనే చెప్పాలి. మరి ఇటుక బట్టీల యాజమాన్యంకు వేరే చట్టాన్ని అమలు చేస్తున్నారో ఏమో తెలియదు కానీ ఇటు వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడరు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నా కూడా ఈ ఇటుక బట్టిలపై ఏ అధికారి దృష్టిసారంచకపోవడం శోచనీయం. జిల్లా కార్మిక, ఆరోగ్య శాఖ అధికారులతోపాటు పలు శాఖల అధికారులు ఈ విషయంలో కార్యాలయాలకే పరిమితం అవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటు పైగా ఇటుకబట్టి యాజమాన్యాల ధన బలం ముందు అధికారులు తేలిపోతున్నారనే విషయం పలు సందర్భాల్లో తేటతెల్లమైంది కూడా. గతంలో కార్మికులపై జరిగిన దాడులకు విసిగెత్తి ఇక్కడి నుండి వెళ్ళిపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కానీ అక్కడ పనులు లేక పొట్ట చేత పట్టుకొని ఇక్కడికి రాక తప్పడం లేదు. అయితే వీరికి అనుకూలంగా ఉన్న చట్టాలతో కార్మికులను సమయ పాలన లేకుండా తీవ్రమైన ఎండల్లో పనులు చేయించుకుంటున్నారు. వీరి కోసం పోరాటం చేస్తున్న పలు సంఘాలు ఉన్నా, వీరికి ఎలాంటి న్యాయం జరగడం లేదు. అందరూ చట్టాలను అనుకూలంగా మార్చుకుంటున్నారే కానీ వీరికి మాత్రం ఫలాలు అందించడంలో ఒక అడుగు వెనకనే వుంటున్నది. నిత్యం వందలాది కార్మికులు రోగాల బారిన పడి లేవలేని పరిస్థితుల్లో ఉన్నా వాళ్లకు సరైన వైద్యం అందించడంలో యాజమాన్యాలు విఫలమవుతున్నారనడానికి ఇదివరకు జరిగిన కొన్ని మరణాలే సాక్ష్యం. మరణాలను, హత్యలను కప్పిపుచ్చడంలో కూడామన ఇటుక బట్టీల యాజమాన్యాలకు అలవాటైన విషయం అందరికివిదితమే. కార్మికులకు పంచభక్ష పరమాన్నం లేకున్నా ఉండేందుకు కనీస సౌకర్యాలు,తమ పిల్లలకు కాసింత చదువు. వీటిని బట్టీల యాజమాన్యం కలిపిస్తే వారే దేవుళ్ళు అంటారేమో ఈ అమాయకుపు వలస కార్మికులు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# లారీలు, క్వారీలు ఉన్నాయన్నోళ్లు
# ఆధారాలు చూపించాలే

**- కాంగ్రెస్ సర్కార్‌లోనే అక్రమంగా ఇసుక తరలిస్తాండ్లు**

**- నిరాధార ఆరోపణలు చేసి ప్రజల నుంచి దూరం చేసిండ్లు**

**- ప్రజల కోసమే పని చేశా...నా పక్షాన ప్రజలే ప్రశ్నించాలే**

**- ప్రెస్‌మీట్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్**



మంథని : పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా పని చేసిన తనపై కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేశారని, ఈ ప్రాంతంలోని ఇసుక క్వారీలు, లారీలన్నీ తనవేనని బదనాం చేశారని, ఇసుక క్వారీలు, లారీల ఆధారాలు చూపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంలో ఒకసారి ఎమ్మెల్యేగా, మరోసారి జెడ్పీచైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించానని, ఆనాడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కు మకాం మార్చకుండా ఇక్కడే ఉంటూ ప్రజలతో కలిసి వారికి తనవంతు సేవలు అందించానని అన్నారు. ప్రజలకు సేవ చేయడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటి నుంచి మొన్నటి వరకు తనపై అసత్యపు ఆరోపణలు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో నడుస్తున్న ఇసుక క్వారీలన్నీ తనవేనని, లారీలన్నీ తనవేనని ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న క్వారీలే ఇప్పుడు నడుస్తున్నాయని, ఆనాడు ఇసుక క్వారీలు, ఇసుకకు సంబంధించి డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చేరేవని, కానీ ఈనాడు అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని అన్నారు. ఇటీవలి కాలంలో భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్, కాటారం, మంథని, ముత్తారం మండలాల్లోని ఇసుక క్వారీల నుంచి అక్రమంగా తరలివెళ్తున్న అనేక లారీలను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారని ఆయన అన్నారు. అక్రమ ఇసుక రవాణా ఏ ప్రభుత్వం,ఎవరి హయాంలో జరుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఆనాడు తనపై అసత్య ప్రచారం చేశారని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో తనపై చేసిన ఆరోపణలను ఎందుకు రుజువు చేయడం లేదని ప్రశ్నించారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించి తనను దూరం చేయాలన్నదే వారి లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారం అప్పగిస్తే వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా జెడ్పీ చైర్మన్‌గా తాను ఈ ప్రాంత ప్రజల కోసమే పనిచేశానని, మొట్టమొదటి బీసీ బిడ్డగా అవకాశం వస్తే ఈ ప్రాంతంలోని పేదవర్గాలకు మేలు చేయాలని తాపత్రయపడ్డానని అన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేసి ప్రజల నుంచి దూరం చేసిన కాంగ్రెసోళ్లను ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, మంథని నియోజకవర్గ ప్రజలు తన పక్షాన కాంగ్రెస్ నాయకులను ఆధారాలు చూపించాలని డిమాండ్ చేయాలన్నారు. 2018, 2023లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ నాయకులు రాబోయే ఎన్నికల వరకు ఎదురు లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారని, రాబోయే రోజులు మంథని నియోజకవర్గంలో ఎవరిని ఎదుగనీయకుండా చేయడంతో పాటు ఎదిగిన తనను ఖతం చేయాలని చూస్తున్నారని ఆయన వాపోయారు.

ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని కాంగ్రెసోళ్లను ప్రశ్నించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఆరేపల్లి కుమార్ నాయకులు తగరం శంకర్ లాల్, జక్కు రాకేష్, వేల్పుల గట్టయ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణానికి అంకురార్పణ

ఖమ్మం : శ్రీరామ నవమి ఉత్సవాలకు భద్రాద్రి సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతోంది..ఉగాది పర్వదినం నుంచి శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఉత్సవ మూర్తులకు ఉత్సవాంగ స్నపనం తో బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు వేద పండితులు, ఆలయ నిర్వాహకులు. శ్రీరామ నవమి వేడుకలకు అంకురార్పణతో భద్రాద్రికి కల్యాణ శోభ సంతరించుకుంటోంది. ఈ నెల 17 న సీతారాముల కళ్యాణం, 18 న శ్రీరామ పట్టాభిషేకం జరగనుంది..దీనికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీరామ నవమి ఉత్సవాలు కు సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు?అంగరంగ వైభవంగా జరుగు శ్రీరామనవమికి స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉగాది పర్వదినం సందర్భంగా స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించిన అర్చకులు అనంతరం స్వామివారికి నూతన వస్త్రాలతో అలంకరించారు. ఉగాది పర్వదినం సందర్భంగా పవిత్ర పావన గోదావరి నది నుండి తెచ్చిన జలంతో ఉగాది పచ్చడి తయారు చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉగాది ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఉత్సవారంభం కార్యక్రమాన్ని అర్చకులు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి కల్పవృక్ష వాహనంపై ఊరేగింపు నిర్వహించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల అంకు రార్పణ కి శ్రీశ్రీశ్రీ దేవనాద రామానుజ స్వామి హాజరయ్యారు.భద్రాచలంలో ఈ నెల 17న జరగనున్న సీతారాముల కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.. భక్తులు సీతారాముల కళ్యాణం వీక్షించడానికి 16 సెక్టార్లు ఏర్పాటు చేసారు. రెండున్నర లక్షల లడ్డూలు తయారు చేస్తామని, ఐదు లక్షల ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నట్లు ఈవో తెలిపారు. కళ్యాణాన్ని వీక్షించేందుకు వచ్చే భక్తులందరికీ చల్లని తాగునీరు, సేద తీరడానికి చలువ పందిళ్లు, ఉచిత భోజనం సిద్ధం చేస్తున్నారు. ఏప్రిల్ 9 నుంచి 23 వరకు శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాలైన ఎదుర్కోలు మహోత్సవం సీతారాముల కళ్యాణ మహోత్సవం పట్టాభిషేకం వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# కేఆర్ఎంబీ కీలక నిర్ణయం

## ఏపీ, తెలంగాణకు నీటి కేటాయింపులు



హైదరాబాద్ ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి): తెలుగు రాష్ట్రాల్లో నీటి ఎద్దడి నెలకొన్న వేళ కేఆర్ఎంబీ కీలక నిర్ణయం తీసుకుంది. నాగార్జున సాగర్ జలాశయంలో 500 అడుగులపైన ఉన్న 14 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కృష్ణానదీ యాజ మాన్య బోర్డు త్రిసభ్య కమిటీ నిర్ణయించింది. అందుబా టులో ఉన్న 14 టీఎంసీలలో తెలంగాణకు 8.5, ఆంధ్రప్రదేశ్‌కు 5.5 టీఎంసీల నీటిని కేటాయిం చారు. కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి డీఎం రాయిపురే నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో తెలంగాణ ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి పాల్గొన్నారు. జంట జలాశ యాలైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో కొద్దిపాటి నీరు ఉన్న నేపథ్యంలో జూన్ వరకు జాగ్రత్తగా తాగునీటి అవసరాల కోసం వాడుకునే విషయమై సమావేశంలో చర్చించారు. అక్టోబరులో తీసుకున్న నిర్ణయాలు, ప్రస్తుత అవసరాలపై చర్చ జరిగింది. అప్పట్లో ఏపీకి 45, తెలంగాణకు 35 టీఎంసీలు కేటాయించగా.. అందులో తమకు మరో ఐదు టీఎంసీల మిగులు ఉందని, తెలం గాణ అదనంగా 7 టీఎంసీలు వినియోగించుకొం దని ఏపీ ఈఎన్సీ పేర్కొన్నారు. సాగర్ నుంచి వెంటనే తమకు ఆ 5 టీఎంసీల నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల్లో ఏపీ ఎక్కువ మొత్తాన్నే వినియోగిం చుకొందని, అంతా లెక్కలోకి రాలేదని తెలంగాణ ఈఎన్సీ అనిల్ పేర్కొన్నారు. శ్రీశైలం నుంచి ఏపీ ఎలాంటి అవసరాలకైనా నీరు తీసుకోకుండా చూడాలని కోరారు. సాగర్ దిగువన తమకు తాగునీటికి చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని, ట్యాంకర్లతో నీరు సరఫరా చేయాల్సి వస్తోందని ఏపీ ఈఎన్సీ తెలిపారు. సాగర్ కుడికాల్వ నుంచి వీలైనంత ఎక్కువ నీరు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ తో పాటు నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల పరిధిలో ఎక్కువ మంది తాగు నీటి కోసం సాగర్ పై ఆధారపడ్డారని తెలంగాణ ఈఎన్సీ వివరించారు. హైదరాబాద్ జనాభాను పరిగణనలోకి తీసుకొని తాగునీటి కోసం ఎక్కువ మొత్తం కేటాయించాలని కోరారు. దీంతో నాగార్జునసాగర్‌లో 500 అడుగులపైన ఉన్న 14 టీఎంసీల నీటిని రెండు రాష్ట్రాలకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకొన్నారు.

## పూలే, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నది కేసీఆర్ మాత్రమే : కేటీఆర్



రంగారెడ్డి : దళిత, బహుజనల నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరణలో చేసి చూపెడుతున్నది కేవలం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రమే అని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

విద్యతోనే వికాసం వస్తుంది. వికాసం నుంచి ప్రగతి వస్తుంది. ప్రగతి నుంచి సమాజంలో సమానత్వం వస్తుందని పూలే చెప్పారు. ఆ విధంగా అంబేద్కర్, పూలే మాటలను ఆచరణలో అమలు చేసింది కేసీఆర్ అని ఘంటా పథంగా చెప్పొచ్చు. 1008 గురుకుల పాఠశాలలను కేసీఆర్ స్థాపించారు. గురుకులాల్లో ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు లక్షా 20 వేల చొప్పున ఖర్చు పెట్టి చదివించారు. ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా గురుకుల విద్యార్థులను తీర్చిదిద్దారు. విద్య మాత్రమే కాదు.. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారు. రూ. 11 వేల కోట్లతో గొర్రెల పెంపకం అమలు చేశారు. మత్స్యకారులకు రూ. 30 వేల కోట్లతో మత్స్య సంపద సృష్టించారు. నేతన్నకు చేయూత, చేనేత మిత్ర లాంటి మంచి కార్యక్రమాలు తీసుకొచ్చారు. చేతి వృత్తులకు, కులవృత్తులకు కేసీఆర్ అండగా నిలబడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే ఎక్కువ బీసీలకు బీఆర్ఎస్ టికెట్లు ఇచ్చింది. మొత్తం 17 పార్లమెంట్ స్థానాల్లో ఐదు సీట్లు ఎస్సీ, ఎస్టీలకు కేటాయించగా, మిగతా 12 సీట్లలో 6 సీట్లు బీసీలకు కేటాయించారు. ఇలా 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించడం కేసీఆర్ వల్లే సాధ్యమైంది. పూలే జయంతి రాగానే దండేసి దండం పెట్టుడు వేరు. కానీ ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా చేతల్లో చేసి చూపించిన ఒకే ఒక్క నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కేసీఆర్ ఆచరణలో పెట్టారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు, దళిత బంధు అమలు చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పేరిట ఒక్కొక్క దళిత విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదువుకునేందుకు అండగా నిలబడ్డారు. ఈ దేశంలో దళితులకు ఇలా ఇంత వరకు ఎవరూ చేయలేదు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం ఇస్తున్నారు కేసీఆర్. మనందరం కలిసికట్టుగా క్యామ ల్లేష్‌ను గెలిపిద్దాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిగల వ్యతిరేక పార్టీలు..!

### -ఎం ఎస్ పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ



హన్మకొండ ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి):

కాంగ్రెస్, బీఆర్ఎస్ మాదిగల వ్యతిరేక పార్టీలని ఆ పార్టీలకు ఓటు వేయొద్దనిఎం ఎస్ పి జాతీయ నాయకులు మందకుమార్ మాదిగా అన్నారు. శుక్రవారం హంటర్ రోడ్ వేద కన్వెన్షన్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను రాజకీయంగా అణిచివేస్తుందని అలాంటి కాంగ్రెస్ కు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలంతా ఏకమై ఓడించాలన్నారు.

అలాగే మొదట మాదిగల కు టికెట్ ఇవ్వకుండా మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీని మాదిగలు ఎవరు నమ్మవద్దని ఆయన తెలిపారు.ఈనెల 15న పరకాలలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల వరంగల్ పార్లమెంట్ స్థాయి సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరై భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారని తెలిపారు. కావున ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుండి మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న కాపు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎం ఎస్ పి వరంగల్ ఇన్చార్జ్ మంద రాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు బండారు సురేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేతల్ల రమేష్ మాదిగ, ఎంవైఎస్ మాజీ నాయకులు చేతల్ల శివ మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్‌హొ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రేణిగుంట్ల ఉమామహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు రాజారపు కిరణ్, సుంచు రజిని కుమార్ మాదిగ, కుమ్మరి శ్రీనివాస్ మాదిగ, మాదిగ, మంద స్వరాజ్ మాదిగ,నద్దునూరి కిరణ్ మాదిగ, తిప్పారపు మల్లేష్ మాదిగ,క్రాంతి మాదిగ , జయవర్ధన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## ఎంసెట్ కోచింగ్ పేరిట సెకండ్ ఇయర్ క్లాసులు చెప్తున్నారు

### సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్

హన్మకొండ ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి):



ఇంటర్మీడియట్ కార్పొరేట్ కాలేజీలు రూల్స్ కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ చెప్పారు. వేసవి సెలవుల్లో ఎంసెట్ కోచింగ్ పేరుతో సెకండ్ ఇయర్ క్లాసులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం ఆయన హనుమకొండ లోని తన ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. హనుమకొండలో స్టూడెంట్లకు వేసవి సెలవులు ఇవ్వకుండా క్లాసులు నిర్వహిస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ రాకముందే జరుపుతున్న అడ్మిషన్లను రద్దు చేయాలని కోరారు. ఈ ఏడాది నుంచి ఇంటర్ అడ్మిషన్లను ఆన్లైన్ ద్వారా చేపట్టాలని, తెలంగాణలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేసి, కార్పొరేట్ కాలేజీల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఒక కాలేజీకి పర్మిషన్ తీసుకుని, అనేక బ్రాంచులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## షర్మిళ దూకుడుకి కారణం ఎవరు?

కడప : షర్మిల అంత ధైర్యంగా ఎలా మాట్లాడగలుగుతున్నారు? ఆమె వెను కున్నది ఎవరు? చంద్రబాబా? కాంగ్రెస్ హై కమాండ్ ఉందా? సొంత అన్నపై ఆ స్థాయిలో ఎందుకు విరుచుకుప డుతున్నారు? ఇలా రకరకాల చర్చ కొనసాగుతోంది. ఆమెకు అంత ధైర్యం ఎక్కడి నుంచి వచ్చిందన్న ప్రశ్న ఉత్పన్న మవుతోంది. జగన్ సోదరి కావడంతోనే ఏం చేయలేరన్న ధీమానా? మరో కారణం ఉందా? అసలు షర్మిల వెనుక ఉన్నది ఎవరు? ఇప్పుడు అందరి నోట ఇదే వినిపిస్తోంది. బలమైన చర్చ నడుస్తోంది. జగన్ ను రాజకీయ ప్రత్యర్థులు కూడా అనలేని మాటలను షర్మిల అనగలుగుతున్నారు. బలమైన ఆరోపణలు చేయగలుగుతున్నారు. షర్మిల వెనుక ఉండి చంద్రబాబు నాట కం ఆడిస్తున్నారని తరచు వైసిపి నేతలు ఆరోపిస్తుంటారు. షర్మిల కాంగ్రెస్ లో చేరడం, ఏపీ రాజకీయాల వైపు రావడం, పీసీసీ పగ్గాలు అందుకోవడం వెనుక చంద్రబాబు వ్యూహాలు ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయి. ప్రస్తుతం షర్మిల రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేపడుతున్నారు. కడప జిల్లా నుంచి లోక్సభ స్థానానికి పోటీ చేస్తున్నారు. ప్రధానంగా బాబాయ్ హత్య కేసును ప్రస్తావిస్తూ జగన్ పై విరుచుకుపడు తున్నారు. అవినాష్ వెనుక జగన్ ఉన్నారని ఆరోపిస్తున్నారు. ఏకంగా కడప నడిబొడ్డులోనే సౌండ్ చేస్తున్నారు. సాధారణంగా రాష్ట్రంలో విపక్ష నేతలే కడపలో విమర్శలు చేసేందుకు వెనుకడుగు వేస్తారు. అటువంటిది షర్మిల నిర్భయంగా ఆరోపణలు చేస్తుండడం మాత్రం సాహసమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆమె వెనుక బలమైన శక్తి ఉన్నట్లు అనుమానిస్తున్నారు. అది చంద్రబాబుకు మించి ఉండొచ్చు అని భావిస్తున్నా రు.వాస్తవానికి సొంత పార్టీతో ఫెయిల్ అయిన తర్వాత షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించారు. తెలంగాణ రాజకీయాలకు మాత్రమే పరిమితం కావాలని భావించారు. కనీసం ఆమె ఏపీ వైపు చూసేందుకు కూడా ఇష్టపడ లేదు. కానీ ఉన్నట్టుండి పరిస్థితి మారిం ది. కర్ణాటక కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ ఎంటరయ్యారు. షర్మిలను కాంగ్రెస్ పార్టీలోకి తెచ్చారు. తెలంగాణ ఎన్నికల్లో పోటీ చేయాలని షర్మిల భావించారు. అందుకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఒప్పుకోలేదు.



దీంతో షర్మిల తప్పనిసరి పరిస్థితుల్లో ఏపీకి రావాల్సి వచ్చిందని టాక్ నడిచింది. కానీ షర్మిల ఏపీ వైపు రావడానికి ప్రధా న కారణం రేవంత్ రెడ్డి అని తెలు స్తోంది. కష్టకాలంలో ఉండగా తెలంగా ణ కాంగ్రెస్ పగ్గాలు అందుకున్న రేవంత్ దూకుడుగా వ్యవహరించారు. కాంగ్రెస్ పార్టీని ఏకతాటిపైకి నిలపగలిగారు. పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు. రేవంత్ రెడ్డి ఉ దంతాన్ని ఉదాహరణగా తీసుకునే షర్మిల ఏపీలో కాంగ్రెస్ పగ్గాలు తీసుకుని దూకుడుగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది.ప్రస్తుతం తెలంగాణతో పాటు కర్ణాటకలో కాంగ్రె స్ పార్టీ అధికారంలో ఉంది. ఏపీకి సం బంధించి రాజకీయ నేతల మూలాలు ఈ రెండు రాష్ట్రాల్లో ఉన్నాయి. ముఖ్యంగా హైదరాబాదులో ఏపీలోని ప్రతి రాజకీయ నేతల ఆస్తులు, వ్యాపారాలు కొనసాగుతున్నాయి. దీంతో అక్కడ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో నేతలు తగ్గి వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో వైసిపి నేతలు అతీతులు కాదు. అందుకే వారి దూకుడుకు కళ్లెం వేసి షర్మిల ముందుకు సాగుతున్నారు. తెలంగాణలో పరిస్థితులను చూసి ఇక్కడ షర్మిల స్వేచ్ఛగా రాజకీయాలు చేయగలుగుతున్నారు. వైసిపి తో పాటు జగన్ పై షర్మిల బలమైన ఆరోపణలు చేస్తుండగా.. ఆ స్థాయిలో షర్మిలపై వైసీపీ నేతలు విరుచుకు పడడం లేదు. ఒకటి తెలంగాణలో ఆస్తులు తో పాటు వ్యాపారాలు.. మరోవైపు షర్మిల వైయస్ బిడ్డ కావడంతో వైసిపి నేతలకు ఎటూ పాలు పోవడం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే షర్మిల దూకుడు వెనుక రేవంత్ రెడ్డి ఉ న్నారని స్పష్టమైంది. రేవం త్ మాదిరిగా దూకుడుగా వ్యవహరించి ఏపీకి భావి నాయకురాలిగా అవతరించాలని షర్మిల భావిస్తున్నారు. మరి ఆమె ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

రంగంలోకి ఐప్యాక్

ఇప్పుడు ఐప్యాక్ ఏపీలో అన్ని పార్టీలకు పని చేస్తోంది. మీరు చదివింది నిజమే. వైసిపి తో పాటు ప్రత్యర్థి పార్టీలకు సైతం ఐప్యాక్ సేవలందిస్తోంది. ప్రత్యర్థి పార్టీలను పలుచన చేసేందుకు ఆ టీం చేయని ప్రయత్నాలు లేవు.

## పొరపాటున కూడా అలా చేయొద్దు..

### - లేదంటే నిలువునా మోస పోతాం

సిద్దిపేట : రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. మనం పదేళ్లు పాలించినం..వాళ్లు వచ్చి నాలుగు నెలలు కాలేదు. ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత పెరిగింది. కాంగ్రెస్ మీద కోపంతో బీజేపీకి ఓటేస్తే పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయితదని మాజీ మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ ఎన్నికలపై శుక్రవారం కొండ భూదేవి గార్డెన్‌లో సిద్దిపేట పట్టణ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో హరీశ్ రావు పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో సగం కట్టిన వెటర్నరీ కాలేజీని రద్దు చేసి సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్‌కు తరలించుకు పోయాడని ఆరోపించారు.వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అని గంభీర ఉపన్యాసాలు ఇచ్చారు. ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రేవంత్ రెడ్డి దగ్గర సరుకు లేదు, పని లేదని విమర్శించారు. బీజేపీ పేదలకు, తెలంగాణకు వ్యతిరేక పార్టీ.

బీఆర్ఎస్‌ను ఖతం చేయాలనే కుట్ర..

సిలేరును లాక్కుని మనకు అన్యాయం చేసిన పార్టీ అని గుర్తు చేశారు. పదేళ్లలోబీజేపీ చేసిన ఒక్క మంచి పని ఉందా? అని సూటిగా ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని రేవంత్ రెడ్డి బురదజచ ల్లిండ్లు.. ఇప్పుడు మోదీని బడేమియా అంటుంటున్నడని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై తెలంగా ణలో బీఆర్ఎస్ లేకుండా చేయాలనే కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీని ఓడించే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని ముస్లిం సోదరులు గుర్తించాలి. ఇచ్చిన హామీలు తప్పిన కాంగ్రెస్ మెడలు వంచాలంటే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు.





# ముగిసిన కోటి తలంబ్రాల దీక్ష

## రామభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

**గజ్వేల్: 12 ఏప్రిల్ 2024** (ప్రజా కలం ప్రతినిధి )

భద్రాచల సీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు అందించాలనే బాధ్యతను గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామారాజుకు ఇచ్చారు. గత నెల రోజుల నుండి కోటి తలంబ్రాల దీక్షను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించి లక్ష మంది భాగస్వాములను చేసి నేటితో కోటి తలంబ్రాల దీక్ష పూర్తి చేశారు. భద్రాచల దేవస్థానం అందజేసిన 150 కిలోల గోటి తలంబ్రాలు (వడ్లు) గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి ఇచ్చారు. ఊరు, వాడా, కుల, మతాలకు అతీతంగా, చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా రామనామ స్మరనే లక్ష్యంగా గోటితో వడ్లు ఒలిచి తలంబ్రాలుగా చేసి రామకోటి రామరాజుకు అన్ని గ్రామాల భక్తులు అందజేశారు. మేము భద్రాచలం వెళ్లలేకున్న మేము ఒలిచి ఈ తలంబ్రాలు కల్యాణానికి వెళ్లడం మా అదృష్టం అని భక్తులు కొనియాడారు. ఇలాంటి అదృష్టం మాకు కలుగజేసి రామకోటి రామరాజుకు కృతజ్ఞతలు తెలిపి మళ్ళీ ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు కోరారు.





# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు అఖండ విజయం ఖాయం: మంత్రి కొండా సురేఖ



గజ్వేల్: 12 ఏప్రిల్ (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ లో శుక్రవారం డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రజ్ఞాపూర్ హరిత హెూటల్ నుండి గజ్వేల్ వరకు ప్రధాన రహదారి మీదుగా భారీ బైక్ ర్యాలీ తో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శోభ గార్డెన్ వరకు చేరుకుని అక్కడ కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు,యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నీలం మధుని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అధికార పార్టీ అభ్యర్థి గెలిస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు అఖండ విజయం ఖాయం అని అన్నారు.



# రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

## మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి,ఏప్రిల్12, (ప్రజాకలం ప్రతినిధి):

మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని నాయకులకు,కార్యకర్తలకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వినాయక నగర్ డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ నాయకుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,మల్కాజిగిరి నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎంబిసీ కార్పొరేషన్ చైర్మన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేస్తానని విఫలమైన విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. మల్కాజిగిరి రైల్వే చక్రబంధం నుండి విముక్తి పొందాలంటే, మల్కాజిగిరి మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బద్దం పుష్పలత పరశురాం రెడ్డి,జేఏసీ వెంకన్న, రావుల అంజయ్, డివిజన్ అధ్యక్షులు తులసి సురేష్, ఖలీల్,చందు,మల్లికార్జున్ గౌడ్,బాలకృష్ణ,ఫరీద్, హేమలత రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, అజయ్,పేపర్ శీను, రామచందర్,సంతోష్,సత్య లక్ష్మీ,శ్రీదేవి,సంధ్య,అరుంధతి, జోసెఫ్,సుధాకర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేలో లో వాసవి మాత చలివేంద్రం ప్రారంభం

గజ్వేల్:12 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

సమాజ సేవలో ముందు వరుసలో ఆర్యవైశ్యులు ఉంటారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవి మాత చలివేంద్రం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడానికి



చలివేంద్రం ఉపయోగపడుతుందని,సమాజ సేవలో ఆర్యవైశ్యులు పాత్ర మరువలేనిది అని దాన ధర్మాలు చేస్తూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యులను, వాసవి చలివేంద్రం నిర్వాహకులు, అంతునూరి శివకుమార్, తోట బిక్షపతి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఇటిక్యాల సర్పంచ్ రావి కంటి చంద్ర శేఖర్ కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, కబడ్డీ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, మరుమాముల ఓంకార్, కైలాస ప్రభాకర్, జే శేఖర్, ఎర్రం శ్రీనివాస్, గుడాల రాధాకృష్ణ, రుక్మయ్య, దూబకుంట ప్రభాకర్, గందే సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

గజ్వేల్:12 ఏప్రిల్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డు కు చెందిన మంగలి శ్రీ రామ్ నర్సింలు మధుమేహం బాధపడుతూ హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట సాయి, భాను, వేణు, రామచంద్రం, కృష్ణ, బాల్ నర్సు, నర్సింగ రావు, స్వామి తదితరులు ఉన్నారు.





# కాంగ్రెస్ ప్రచార రథాలను ప్రారంభించిన బండి రమేష్

## -ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లాలి
## -6 గ్యారంటీల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించండి
## -కూకట్ పల్లి నియోజకవర్గం లో మెజారిటీ దిశగా ముందుకెళ్లాలి

కూకట్ పల్లి, ఏప్రిల్ 12, ప్రజా కలం ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలో ప్రచారానికి నిర్వహించే ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి, రాష్ట్రానికి ఎనలేని సేవలందించిందని అన్నారు. తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరు పథకాల గ్యారెంటీతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలను అమలు చేసన్తా ప్రజలకు మరింత దగ్గర అయిందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు పథకాల అమలుతో ప్రజల రూపులేఖలు మారిపోయాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కార్యకర్తలు చొరవ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు.

మల్కాజ్ గిరి పార్లమెంటు సెగ్మెంట్లో అత్యధిక మెజారిటీ కూకట్ పల్లి నియోజకవర్గం నుండి సాధించే దిశగా కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, గాలి బాలాజీ, సంజీవరావు, ప్రతాపరెడ్డి, కోప్పి శెట్టి దినేష్, మేకల మైఖేల్, అరవింద్ రెడ్డి, చున్ను పాష, తోచర్, గంధం రాజు, అనిల్ రెడ్డి, ప్రసన్న కుమార్, నరసింహా, లక్ష్మణ్, రజిత, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.




# చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా.

సంస్థాన్ నారాయణపురం ఏప్రిల్ 12 ప్రజా కలం.

భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ చేనేత కార్మికుల భరోసా యాత్రలో భాగంగా ఈరోజు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి విగ్రహానికి పూలమాల వేసి చేనేత కళకారుల సమస్యలను తెలుసుకొని తాను గెలిచిన వెంటనే కేంద్ర ప్రభుత్వ సహకారంతో వాటిని పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగారి రఘు,సురపల్లి జనార్ధన్,చెరుపల్లి లక్ష్మయ్య,మేనేజర్ విడం వెంకటేశం, చిలుకూరి శ్రీను, సురపల్లి జోహార్, ఏలే నరసింహ,సోలాపురం నారాయణ, సింగం బిక్షపతి,సింగం భాస్కర్, పగిడిమర్రి విష్ణు, సంగిశెట్టి నరేష్,గంజి ఉమాకాంత్,గుర్రం సత్యనారాయణ, విడం రవీందర్, గంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.





# నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే జహంగీర్ ను గెలిపించండి

వలిగొండ ఏప్రిల్ 13 ప్రజాకలం: కార్మికుల కోసం రైతుల కోసం వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి కృషి చేయడంలో అగ్ర భాగాన ఉన్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్ కు ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు.మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో సిపిఎం ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మద్దతు ధర అందించలేకపోయారని,మరోవైపు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని దివాలి తీయించి రైతులను కూలీలుగా, కార్మికులుగా,మార్చారన్నారు.. అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ వాళ్లకు అప్పజెప్పి కార్మికుల వారి సమస్యలు పోరాటం తొలగించాలని విమర్శించారు.స్వార్థ, అవకాశవాద రాజకీయ నాయకులను ఓడించి,పోరాట చరిత్ర కలిగి,నిత్యం ప్రజల మధ్యన ఉంటూ,ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్ ను ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో,ప్రశ్నించే గొంతును,పార్లమెంట్ కు పంపాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పులిగిల్ల సిపిఎం నాయకులు దొడ్డి బిక్షపతి,వడ్డమాని వెంకటయ్య,వేముల అమరేందర్,బొడ్డు రాములు, వేముల ముత్తయ్య,దొడ్డి యాదగిరి,వేముల నాగరాజు,వడ్డెమాని మధు, మంద విజయ్,వేముల జ్యోతిబస్,బుగ్గ ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు

# సమిష్టిగా పని చేద్దాం ఫలితాలు పొందుదాం: కూన శ్రీశైలం గౌడ్

ప్రజాకలం/కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో అందరం కలిసి సమిష్టిగా పని చేద్దాం ఫలితాలు అందిద్దామని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్



నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ బస్తీలకు చెందిన ప్రజలు, పలు సంక్షేమ సంఘాల నాయకులు, ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కూన శ్రీశైలం గౌడ్ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీశైలం గౌడ్ కి అభినందనలు తెలిపారు. పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు వివిధ కాలనీకి చెందిన ప్రజలు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి స్థానికంగా ఉన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కొలను గోపాల్ రెడ్డి ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల కోసం పోరాడే జహంగీర్ ను గెలిపించాలి

## -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా





**భువనగిరి, ఏప్రిల్ 12, (ప్రజా కలం)**

నిరంతరం ప్రజల తరపున నిలబడుతూ హక్కుల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి యండి.జహింగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం నిర్వహించిన అనంతరం జహంగీర్ ని గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మహోత్సవ తెలంగాణ రైతాంగ పోరాట వారసత్వాన్ని ఉనికి పుచ్చుకున్న సిపిఐ(ఎం) దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నదని అన్నారు. పేదలు కష్టజీవుల తరపున నీతితో నిజాయితీతో పోరాడుతూ ప్రభుత్వ రంగాన్ని పాడు కాపాడుకోవడానికి సిపిఎం నిరంతరం ఉద్యమిస్తుందని నర్సింహ తెలియ జేశారు. బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ లాంటి పార్టీలన్నీ ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా బడా కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నా యని విమర్శించారు. మరోవైపు అంబానీ అదానీలకు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతూనే మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ బిజెపి ప్రజల మధ్యన చిచ్చు పెడుతుందని ఓట్లు రాబట్టుకునే పన్నాగం బీజేపీ పన్నుతుందని విమర్శించారు. డీజిల్ పెట్రోల్ విచ్చలవిడిగా పెంచుతూ మోయరాని భారాలతో పేదల నడుము డుతూ మతాన్ని దేవుడిని అడ్డం పెట్టుకొని ఓట్లు గుంజుకుంటుందని అన్నారు.

ప్రజా వ్యతిరేక బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ లను ఓడించి ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి ఎండి జాహంగీర్ ను గెలిపించాలని ప్రజలను కోరారు.

ఈనెల 19న భువనగిరి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్లమెంటు అభ్యర్థి ఎండి. జహంగీర్ నామినేషన్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండా అశోక్, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ, సభ్యులు కాసారం మల్లయ్య, కొండా హైమావతి, కూకుట్ల చొక్కాకుమారి పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీ పార్వతీ సమేత పంచముఖ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

వలిగొండ ఏప్రిల్ 13 ప్రజాకలం:మండల పరిధిలోని వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం కొండపై కొలువైన శ్రీ పార్వతీ సమేత పంచముఖ



రామలింగేశ్వర స్వామి వారి శివాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యహవాచనం, పంచగవ్యము,గోపూజ, అఖండ దీపారాధన, దీక్షాదరణ,మండపారాధన తదితర విశేష పూజలు వేద పండింతులు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు, సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న జెడ్పి చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

**మహేశ్వరం, ఏప్రిల్ 12, (ప్రజా కలం)**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి గార్లతో కలిసి సమావేశంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ డాక్టర్ తీగల



అనిత హరినాథ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున మెజారిటీ తీసుకురావాలని బూత్ కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఏ సమస్య ఉన్న ,బూత్ కమిటీలలో ఏ ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని చెప్పుకుంటూ ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ కోసం బలంగా పనిచేసే విధంగా చూడాలని రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన గ్యారెంటీలను ప్రజల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి బూతు కమిటీ సభ్యుడు వారికి కేటాయించిన ఓటర్లను ప్రతి రోజు కలిసి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసే విధంగా చర్యలు



తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి , మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, ఉమెన్ కమిషన్ నేరెళ్ళ శారద,బడంగ్పేట్ మేయర్ పారిజాత నరసింహారెడ్డి , మండల స్థాయి ప్రెసిడెంట్లు, డివిజన్ స్థాయి ప్రెసిడెంట్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కులవృత్తులు కార్పొరేట్ చేయడమే బిజెపి పార్టీ లక్ష్యం

## -బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్



**భూదాన్ పోచంపల్లి : (ప్రజా కలం)**

పోచంపల్లిలో చేనేత భరోసా యాత్ర ప్రారంభించన ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు. సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్. చేనేత భరోసా యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు దేశం ,ధర్మం, డెవలప్మెంట్ , త్రీడీలు సాధ్యం కావాలంటే అది కేవలం మోడీతోనే సాధ్యమని భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి కిరణాలు పురపాలక కేంద్రంలో శుక్రవారం బిజెపి చేనేత భరోసా యాత్ర ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఆయన హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

స్థానిక నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి మహాజన సంఘ ప్రతినిధులతో చేనేత లో రంగంలో ఉన్న సమస్యలపై చేర్పించారు. అనంతరం రైతు భరోసా యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. చేనేత కులవృత్తులని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి పరచడమే బిజెపి లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా చేనేత రంగానికి అత్యంత ప్రాచుర్యాన్ని కల్పించింది బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమైందని ఆయన అన్నారు. ఎన్నడలేని విధంగా పోచంపల్లికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా అవార్డును ఘనత బిజెపి పార్టీకి దక్కిందని ఆయన తెలిపారు. చేనేత కంటూ ప్రత్యేకంగా ఒకరోజు ఉండాలంటే చేనేత దినోత్సవం ప్రభుత్వానికి సాధ్యమైందని ఆయన తెలిపారు. నాటి టిఆర్ఎస్ నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేనేతల సమస్యలు పట్టించుకోకుండా వారి జీవితాలతో ఆడుకుంటున్నాయని వారు అన్నారు. గతంలో ఎంపీగా పనిచేసిన నేను చేనేత రంగాన్ని ప్రోత్సహించడంలో లోక్సభ స్పీకర్ కి కూడా చేనేత వస్త్రాలను అందించి వాటిని ధరించి ప్రాచుర్యం కల్పించాలని నా వంతుగా కృషి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మోత్కూర్ పోచంపల్లి సొసైటీలకు 10 కోట్లు తీసుకొచ్చి కార్మికులకు అందించాలని ఆయన గుర్తు చేశారు. లోక్సభలో మోడీ ప్రభుత్వం వస్తే పూర్తిస్థాయిలో చేనేత రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ అన్ని విధాలుగా కృషి చేయుడానికి ముందుంటుందని ఆయన తెలిపారు రానున్న ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసింది గత ప్రభుత్వాలే బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు. పురపాలక కేంద్రంలో నిర్వహించిన నూతన భరోసా యాత్ర కార్యక్రమానికి బూర నరసింహ గౌడ తో హాజరై యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సొసైటీలను పూర్తిగా నిర్వీర్యం చేసిన ప్రభుత్వం టీ ఆర్ఎస్ అని ఆయన అన్నారు. గడచిన పదేళ్లలో ఒక్కసారి కూడా సంస్థల ఎన్నికల నిర్వహించకుండా సొసైటీ నిర్వీర్యం చేసి చేనేత అభివృద్ధికి ఆటంకం కలిగించాయని ఆయన అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక చేరిత కార్మికులు ఉన్న జిల్లాగా ఉన్న కూడా ఏ విధమైన అభివృద్ధికి తావివ్వకుండా నిర్వీర్యపరిచారని వారు తెలిపారు. బిజెపి ప్రభుత్వమే చేతివృత్తుల అభివృద్ధి పరచడం లక్ష్యంగా ముద్ర రుణాలు అందించి వారి జీవితాలకు బాసటగా నిలిచిందని ఆయన అన్నారు సబ్సిడీ కూడా అందించి మరోసారి వారి అభివృద్ధిలో బాట వేస్తున్న ప్రభుత్వం బిజెపి అని ఆయన తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో చేతి వృత్తుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిజెపికి మరోసారి ఆశీర్వదించి మోడీ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుదాసరి మల్లేశం, కర్నాటి ధనంజయ, బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దోనూరు వీరారెడ్డి, సీ, న్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యన్నం శివకుమార్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం, అసెంబ్లీ కన్వీనర్ చెక్క కృష్ణ, కిసాన్సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి,బిజెపి మండల పట్టణ శాఖ అధ్యక్షులు డబ్బికారు సాహిష్, గుండ్ల రాజు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి భైరు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు చింతల రామకృష్ణ కొంతం శంకర్ గౌడ్, కేసారం కృష్ణారెడ్డి, పట్టణ నాయకులు ఏలే శ్రీనివాస్, తండ రమేష్, నాయకులు వినయ్, చెరుకు వెంకటేష్, బండిరాల సుశీల, వంగూరి రాజు ,ఒంటెద్దు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక కొరకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి, ఏప్రిల్ 12, (ప్రజా కలం)

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామం మార్చాల గ్రామాలలో పూర్తి మొత్తంలో ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో ఇంటి నిర్మాణాలు జరుగుచున్నాయని అందులో భాగంగా ఈరోజు కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాండ్ల నీలమ్మ - వెంకటేష్ ఇంటి నిర్మాణం కొరకు రెండు ట్రాక్టర్స్ ఇసుకకు ఆర్థిక సహాయాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దారమోని గణేష్ అందించడం జరిగింది.అదేవిధంగా కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన శానమోని కృష్ణయ్య ఇంటి నిర్మాణం కొరకు రెండు ట్రాక్టర్స్ ఇసుకకు ఆర్థిక సహాయాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి గ్రామ నాయకుల ద్వారాహో దారమోని గణేష్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు, భారత జాగృతి నాయకుడు దారమోని గణేష్, పంజుగుల, మార్చాల గ్రామానికి చెందిన నాయకులు ఎంపిటిసి సంతోష మల్లేష్, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభకర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 12, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర రవాణ బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభకర్ గౌడ్ ను మహేశ్వరం యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ లోని పలు కాలనీ లకు మిని బస్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే రూట్ మ్యాప్ తయారు చేయమని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## చేవెళ్ల బహిరంగ సభను విజయవంతం చేయాలి

### బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 12, (ప్రజా కలం)

శనివారం నాడు జరిగే చేవెళ్ల బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి పిలుపునిచ్చారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో



భాగంగా రేపు చేవెళ్ళలో జరగనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య , మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్,యువ నేత కార్తిక్ రెడ్డి గార్లతో కలిసి మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి పరిశీలించారు. కెసిఆర్ వచ్చే బహిరంగ సభను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలను కార్యకర్తలను అధిక సంఖ్యలో తరలించాలని కోరారు.

## మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్

శంషాబాద్, ఏప్రిల్ 12, (ప్రజా కలం)

శంషాబాద్ మండలం నానాజీపూర్ గ్రామంలో మైసమ్మ బొడ్రాయి నూతన గుడి నిర్మాణంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నానాజీపూర్ సర్పంచ్ నర్సింహారెడ్డి, సుధాకర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సుకుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామస్వామి గౌడ్, ఈశ్వర్, మల్లేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ లింగం గౌడ్, సంపత్ కుమార్ యాదవ్ రామ్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రంజిత్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్ సత్తా చూపించాలి

- మత విద్వేషాలు రెచ్చగొట్టడమే బిజెపి లక్ష్యం
- బలమైన నాయకత్వం కలిసి పనిచేస్తే రంజిత్ గెలుపు తథ్యం
- అభివృద్ధి చెయ్యని బిజెపి టిఆర్ఎస్ ఓటుహడిగే హక్కులేదు
- ప్రజలకు నమ్మకం విశ్వాసం కలిగిన వ్యక్తి రంజిత్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి సలహాదారుడు చేవెళ్ల ఇంచార్జ్ వేం నరేందర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ అబ్యర్థి రంజిత్ రెడ్డి , మహేశ్వరం ఇంచార్జి కేఎల్ఆర్





మహేశ్వరం, ఏప్రిల్ 12, (ప్రజా కలం)

రంజిత్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్ సత్తా చూపించాలని ముఖ్య మంత్రి సలహాదారుడు చేవెళ్ల ఇంచార్జ్ వేం నరేందర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో మహేశ్వరం నియోజకవర్గం శ్లోక కన్వెన్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి సలహాదారుడు చేవెళ్ల ఇంచార్జ్ వేం నరేందర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు బలంగా ఉన్నారని అందరూ కలిసి సమిష్టిగా పనిచేస్తే చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన అన్నారు.ఇక టిఆర్ఎస్ బిజెపి పార్టీలు రెండు ఒకటేనని బిజెపి మాత విద్వేషాలు రెచ్చగొట్టి గెలుపు కోసం కుట్ర చేస్తుందని ఆయన అన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే పార్టీ బలం పెరగడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు నెల రోజులపాటు సమిష్టిగా కలిసి పనిచేసి ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ఎలా అమలు చేయగలుగుతుంది కాంగ్రెస్ పార్టీపై నమ్మకం విశ్వాసం ఉన్న ప్రజలతో మమేకమై వారికి విశ్వాసం నమ్మకం కలిగించి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన అన్నారు.ప్రజలవద్దకు వెళ్లి పట్టు వదలకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే వరకు అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజలతోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి రాకతో మహేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ బలంగా పుంజుకుందని కార్యకర్తలను నాయకులను లక్ష్మారెడ్డి చైతన్య పరుస్తూ పార్టీని బలంగా తయారు చేశారని ఆయన అన్నారు.కాంగ్రెస్ గెలుపు కోసం పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి సభా అధ్యక్షత కేఆర్ఆర్ వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి ,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, జెడ్పి చైర్మన్ అనిత హరినాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, బడంగ్ పేట మేయర్ పారిజాత నరసింహారెడ్డి,మద్ది కర్ణాకర్ రెడ్డి, కాకి ఈశ్వర్, కృష్ణ నాయక్, పాండు రంగారెడ్డి,బాల్ రెడ్డి, శివగళ్ళ యాదయ్య, భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని పొగడ్తలతో ముంచెత్తిన సీఎం సలహాదారుడు చేవెళ్ల ఇంచార్జ్ వేం నరేందర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 12, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం శ్లోక కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి సలహాదారుడు చేవెళ్ల ఇంచార్జ్ వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారని అయినా స్థానికంగా ఉంటూ కార్యకర్తలకు నాయకులకు బలానిస్తూ అందరినీ చైతన్య పరుస్తూ కాంగ్రెస్ పార్టీని బలపరిచి పార్టీకి నాయకులకు అండగా కేఎల్ఆర్ నిలిచారని వేం నరేందర్ రెడ్డి పొగడ్తలతో ముంచెత్తారు. కాంగ్రెస్ పార్టీకి



మహేశ్వరం నియోజకవర్గానికి పెద్దదిక్కు గా ఉంటూ కార్యకర్తలకు నాయకులకు అనునిత్యం సలహాలిస్తూ వారికి కావాల్సిన పని చేస్తూ వారికి అందుబాటులో ఉంటూ పార్టీని గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని లక్ష్మారెడ్డి ని అభినందించారు. ఎంపీగా రంజిత్ రెడ్డిని గెలిపిస్తే మహేశ్వరం చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుందని రాబోయే రోజుల్లో మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మహేశ్వరం వచ్చినప్పుడు పార్టీ ఎంతగానో బలహీనంగా ఉందని అప్పుడు కేఎల్ఆర్ తన రాజకీయ అనుభవంతో పార్టీని బలపరచి నాయకులను కార్యకర్తలు చైతన్యపరిచి నేడు పార్టీ బలంగా మారిందని అందుకు కారణం కె ఎల్ ఆర్ అని నరేందర్ రెడ్డి అభినందించారు.



## కాంగ్రెస్ పార్టీ బూత్ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు పిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 12, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్న గారి లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో శ్లోక కన్వెన్షన్ ఏర్పాటు చేసిన బూత్ కమిటీ లోని 10 మంది సభ్యులతో ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి సలహాదారుడు, చేవెళ్ల ఇంచార్జ్ వేం నరేందర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిసిసి, మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి



మహేశ్వరం, ఏప్రిల్ 12, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కొంగర కలాన్ లోని శ్లోక కన్వెన్షన్ హల్ లో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ఇంఛార్జి వేం నరేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, రంగారెడ్డి జిల్లా చైర్మన్ తీగల అనిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల కృష్ణారెడ్డి, ముఖ్య నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## గడ్డం రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీరటి జగదీష్ ముదిరాజ్

మహేశ్వరం, ఏప్రిల్ 12, (ప్రజా కలం)

చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో అమీర్పేట గ్రామ బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీరటి జగదీష్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆవుల రఘుపతి, హైతబాద్ రాజేందర్, గాజుల ఆనంద్, ఎర్ర చంద్ర మోహన్, ఆవుల యాదయ్య, ఇమ్మడి ప్రవీణ్, కటిక ప్రసాద్, కడల భాస్కర్, శ్రీనివాస్ , బాలరాజు , గల్ల శ్రీకాంత్ ,క్యాత్రమోని రాజ్ కుమార్ ముదిరాజ్, గల్లా అనీల్ తదితరులు పాల్గొన్నారు.




మంద కృష్ణ మాదిగతో కలిసి..ఎం ఆర్ పీ ఎస్, ఎం ఎస్ పీ అనుబంధ సంఘాల ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఈటల రాజేందర్.

# తెలంగాణలో పేదవర్గాలకు నిజమైన ప్రతినిధి ఈటల రాజేందర్



## సోనియా, రాహుల్ గాంధీలు కూడా

# మాట తప్పారు

-మాదిగలను కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసింది....

-గతంలో చంద్రబాబు నాయుడు వర్గీకరణ చేశారు. దీనిని సుప్రీంకోర్టుతో రద్దు చేయించింది కాంగ్రెస్ పార్టీ....

-మాదిగలకు ఒక్క సీటుకూడా ఇవ్వని కాంగ్రెస్ కు మాదిగలను ఓట్లు అడిగే హక్కులేదు...

-మోదీ నన్ను చిన్న తమ్ముడిగా చూసుకుంటున్నారు.

-ముఖ్యమంత్రి అయ్యాక దళితులను మోసం చేశారు కేసీఆర్....

-ఆయనను ప్రశ్నించినందువల్లే నన్ను రెండుసార్లు జైలులో పెట్టారు.

-ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ






మల్కాజిగిరి,ఏప్రిల్12, (ప్రజాకలం ప్రతినిధి): ఈటల రాజేందర్ మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల కలని మోదీ నెరవేర్చారు. కృష్ణన్న మీద మోడీ గ చూపించిన ప్రేమ ఆయన ఒక్కరిమీద కాదు జాతి అందరిమీద చూపించినట్టు భావిస్తున్నాం. 30 ఏళ్ళుగా ఒక జాతి తమ హక్కుల కోసం పోరాడుతూ ఉంటే ప్రభుత్వాలు మౌనంగా ఉండడం సరైన పద్దతి కాదు. వారికి రిజర్వేషన్ ఉన్నప్పటికీ వారి కుల వర్గీకరణ జరగడం కూడా అవసరం. సాధారణంగా పార్టీ నాయకులు హామీలిచ్చి, ఒకవేళ ఓడిపోతే తమ హామీలను నెరవేర్చరు. కానీ బీజేపీ పార్టీ అలా కాదు. వారిని ఢిల్లీకి పిలిపించి, మానవత్వంతో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చారు. బీజేపీ రాజకీయకోణంలో ఆలోచనచేయదు అనడానికి ఇది నిదర్శనం. నేడు ప్రధాని మోదీ ఆదివాసీల ఆడబిడ్డ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేసిన ఘనత మోడీ గారిది. ఆయనది మానవతా కోణం, సామాజిక వర్గాల సమాహారపు ఐక్యత.. అభివృద్ధి కోసం పనిచేసే వారు. భారత కేబినెట్‌లో 27 మంది ఓబీసీలు, 12 మంది దళితులు, 8 మంది గిరిజనులు, 5 మంది మైనారిటీలు కేంద్రమంత్రులుగా అవకాశం ఇచ్చారు. గతంలో ఎప్పుడూ కూడా ప్రభుత్వాలు వెనుకబడిన తరగతులకు ఇంత స్థాయిలో అధికారం ఇవ్వలేదు. తెలంగాణలో కూడా బీసీ ని ముఖ్యమంత్రిని చేస్తా అని ప్రకటించిన పార్టీ బీజేపీ. బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే పార్టీ బీజేపీ. కాంగ్రెస్ పార్టీ ఎవరి వైపు ఉందో, బీజేపీ ఎవరి వైపు ఉందో గల్లీ గల్లీకి తెలుసు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలకు చాలా సమయం ఉంది. మీమీ నియోజక వర్గంలో మీకు సంపూర్ణ అవగాహన ఉంది కాబట్టి.. ఎంఆర్‌పీఎస్ నిర్ణయాలను, మందకృష్ణ మాదిగ మద్దతును జాతి మొత్తానికి తెలియజేస్తారని నమ్ముతున్నాను. తద్వారా నన్ను గెలిపించడానికి కృషిచేయాలని కోరుతున్నాను. మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థిగా మన బలహీన వర్గాల బిడ్డ అయిన ఈటల రాజేందర్ గారిని లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరుతున్నాను. ఈటల రాజేందర్ అన్నకు, బీజేపీ పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయమని మన రాజేందర్ గారిని ఓటు వేసి గెలిపించడం ద్వారా మనం ప్రధాని మోదీకి మన కృతజ్ఞతలు తెలియజేసుకోవాలి. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అందుతాయని మనందరికీ తెలుసు. ఈ పథక్షాలు మన ఎంఆర్‌పీఎస్ ఉద్యమం తీసుకొచ్చినవే అని గుర్తుంచుకోవాలి. ఈ ఉద్యమంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఎలాంటి వాటా లేదు. కానీ బీజేపీ అభ్యర్థిగా ఉన్న ఈటల రాజేందర్ అన్నకు ఈ ఉద్యమంలో భాగం ఉంది. ఆరోగ్యశ్రీ పథకం రాకముందు గుండె జబ్బులున్న పేదలు గవర్నమెంట్ ఆసుపత్రికే వెళ్లాల్సి వచ్చేది. కానీ నేడు తెల్ల రేషన్ కార్డులున్న ప్రతీ ఒక్కరికీ ఆరోగ్యశ్రీ కార్డు వచ్చింది. ఈ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరూ మంచి ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవచ్చు. 20 ఏళ్ల క్రితం రాజశేఖర్ రెడ్డి కాలంలో జరిగిన ఈ ఉద్యమంలో ఈటల రాజేందర్ పాత్ర ఎంత ఉందో నేను తెలియజేస్తాను. గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో నేను పేద ముస్లిం కుటుంబంలో గుండెజబ్బు గల పేద అమ్మాయికి వైద్యం చేయించమంటూ అభ్యర్థించాను. ఆయన ప్రతీ ఒక్కరికీ ఇవ్వలేమని చెప్పడంతో రోడ్డుపై ఉద్యమం చేయాలని నిర్ణయించుకున్నాను. రాష్ట్రం మొత్తం గుండెజబ్బు గల పేదలకు ప్రభుత్వమే వైద్యం చేయించాలని డిమాండ్‌తో మేం మీటింగులు ఏర్పాటు చేశాం. ఈటల రాజేందర్ నియోజకవర్గమైన కమలాపూర్ మండలానికి చెందిన శోభన్ అనే బాలుడు ఆ మీటింగులోనే చనిపోవడంతో మేమందరం బిడ్డ శవంతోనే ట్యాంకుబండ్ వరకూ ర్యాలీ చేసాం. ఈ మీటింగులో ఈటల రాజేందర్ అన్న కూడా పాల్గొన్నారు. దీనికి ఈ ఫొటోనే సాక్ష్యం. చివరికి అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి దిగివచ్చి, పేదలందరికీ ఆరోగ్య భీమాను పథకాన్ని ప్రవేశపెడతామని మాటిచ్చారు. అదే ఆరోగ్య శ్రీ పథకం. కాబట్టి ఈ పథకంలో ఈటల రాజేందర్ అన్న పాత్ర ఎంతుందో గమనించండి. 2007 లో 200 రూపాయలుగా ఉన్న వికలాంగుల పెన్షన్ నేడు 6 వేల రూపాయలకు పెరిగింది. భారత దేశంలో ఎక్కడా ఈ పెన్షన్ రూ. 1000 మించడం లేదు. కానీ తెలంగాణలో వికలాంగుల సమాజానికి మేలు జరగడానికి ఇందిరా పార్కు సభలో కూడా పాల్గొన్నారు ఈ టల రాజేందర్ కన్నతల్లినే పోషించలేక పేదలు తల్లిదండ్రులను పెద్ద వయస్సులో బస్టాండులలో వదిలివేయడం, వృద్ధులు బతుకు భారమై ఆత్మహత్యలు చేసుకోవడం వంటి సంఘటనలు నన్న కలచివేశాయి. వారి పెన్షన్లు పెంచడానికి ఉప్పల్‌లో 11 ఏళ్ల క్రితం పెద్ద మీటింగు పెట్టాం. దానిలో ఈటల రాజేందర్, చంద్రబాబు వంటి నాయకులు కూడా వచ్చారు. నేడు ఈ పోరాటం ఫలితంగా ఈ పెన్షన్లు 4 వేల రూపాయలకు పెరిగింది. వృద్ధుల, వితంతువుల పెన్షన్లు పెంచడానికి ఈటల రాజేందర్ ఎంత పాత్ర పోషించారో మీకు తెలుసు. పేదలకు సంబంధించిన మా ఎంఆర్‌పీఎస్ ఉద్యమాలలో ప్రతీ ఉద్యమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు ఈటల రాజేందర్. ఇలా మా పోరాటంలో ప్రతీ ఘట్టంలో అండగా నిలిచారు రాజేందర్. ఆరోగ్యశ్రీ పథకం, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్ కోసం కృషిచేసిన ఈటల రాజేందర్‌కు మీ కృతజ్ఞతలను ఓటు వేసి చాటుకోమని కోరుతున్నాను. ఈ విషయం పదిమందికీ చెప్పగలిగితే, అది వందలు, వేలమందికి చేరుతుంది. లక్షల ఓట్ల మెజారిటీతో ఆయనను గెలిపించవలసిన అవసరం మనకు ఉంది.మేము కేవలం దండోరాను మాదిగల కోసమే కాదు, అన్ని కులాలకు సంబంధించిన పేదల కోసం పోరాటం చేసింది. ఈ పోరాటంలో నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. అయితే మనకు అండగా నిలబడేది బీజేపీ పార్టీ మాత్రమే. షెడ్యూల్ కులాల వర్గీకరణ జరగాలని, మాదిగ బిడ్డలకు ఉద్యోగాలు రావాలని 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్నాము. గతంలో చంద్రబాబు నాకు ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చినా నేను అంగీకరించలేదు. కానీ నేను వద్దనుకుని, మన బలహీన వర్గాలకు చెందిన ఇతరులకు ఇప్పించాను. ప్రధాని నరేంద్రమోదీ గారు మన విశ్వరూప మహాసభకు వచ్చారు. ఈ సమయంలో మోదీ నన్ను చిన్న తమ్ముడిగా చూసుకుంటున్నారని, వరంగల్ పార్లమెంట్ సీటు కృష్ణమాదిగకే అని పేపర్లు, టీవీలు ప్రచారం చేశాయి. కానీ నేను ఈ పదవులకు అంగీకరించలేదు. నాకు పదవులు వద్దు. ఏ పార్టీలోనూ చేరదల్చుకోలేదు. మీ బిడ్డగా ఈ వర్గీకరణకే కట్టుబడి మన జాతి మేలు కోసం పని చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ మాటిచ్చి వర్గీకరణ చేయలేదు.గతంలో చంద్రబాబు నాయుడు వర్గీకరణ చేశారు. దీనిని సుప్రీంకోర్టుతో రద్దు చేయించింది కాంగ్రెస్ పార్టీ. అప్పట్లో రాజశేఖర్ రెడ్డి గారు కూడా వర్గీకరణ చేయిస్తామని మాట ఇచ్చి చేయించలేదు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ నాయకులందరి దగ్గరికీ వెళ్లి ప్రాధేయపడినా వారెవరూ న్యాయం చేయలేదు. సోనియా, రాహుల్ గాంధీలు కూడా మాట తప్పారు. చేస్తానని కూడా చేయట్లేదు.15 శాతం ఎస్సీలలో 12 శాతం మాదిగలుంటారు. కానీ మాదిగలకు తగిన సీట్లు ఇవ్వట్లేదు.మాలలకు మాత్రమే వారికి తరతరాలుగా పార్టీ టిక్కెట్లు ఇస్తున్నారు. షెడ్యూల్ కులాల జనాభాలో 85 శాతం మాదిగలున్నా వారికి టిక్కెట్లు ఇవ్వట్లేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వారు తక్కువ జనాభా ఉన్న మాలలకే ఎస్సీ కోటాలో స్థానాలు కేటాయిస్తున్నారు. మూడు స్థానాలున్న పార్లమెంట్ స్థానాలలో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వలేదు. తెలంగాణలో అసలు ఓటర్ల లిస్టులో మాదిగలకు స్థానం లేనట్లే వారు ప్రవర్తిస్తున్నారు. అలాంటప్పుడు మాదిగలను ఓట్లడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదు.నేనెవరికీ ఏ పార్టీకి వ్యక్తిగతంగా వ్యతిరేకిని కాదు. మన అన్న ఈటల రాజేందర్ ఉద్యమ కాలంలో ఎలాంటి పాత్ర పోషించారో మనకు తెలుసు. కేసీఆర్ ఉద్యమాన్ని నడుపుతున్న కాలంలో 2009లో ఆమరణ నిరాహార దీక్ష చేయబోయేటప్పుడు నేను ఆయనకు మద్దతు ఇచ్చాను. ఆయనను అరెస్టు చేయడంతో నేను ఎంఆర్‌పీఎస్ ద్వారా ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపించాము. ఆయనకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశాం.పొలిటికల్ జేఏసీ ఏర్పాటులో కూడా మేమే పాత్ర పోషించాం. ముఖ్యమంత్రి అయ్యాక దళితులను మోసం చేశారు కేసీఆర్. ఆయనను ప్రశ్నించినందువల్లే నన్ను రెండుసార్లు జైలులో పెట్టారు. ఇప్పుడు మా ఉద్యమం నిలబడింది కానీ కేసీఆర్ ఎలాంటి దుర్గతి పాలయ్యారో మీ అందరూ చూస్తున్నారు. కేసీఆర్ మంత్రులలో ఒక్కరు కూడా దళితులు లేరు. అందరినీ అగ్రకులాలకు వారిని చెందినే మంత్రులుగా, ఎమ్మెల్సీలుగా చేసుకున్నారు. 10 మంది మాదిగ ఎమ్మెల్యేలు ఉంటే ఒక్కరిని కూడా మంత్రిని చేయలేదు.కానీ ప్రధాని నరేంద్రమోదీ మురుగన్ అనే మాదిగ తమ్ముడు ఎమ్మెల్యేగా ఓడిపోయినా కూడా ఆయనను రాజ్యసభ సీటు ఇచ్చి కేంద్ర మంత్రిని చేశారు. అది ఆయనకు మాదిగల పట్ల ఉన్న అభిమానం.ఎస్సీ, ఎస్టీ, బీసీలను అణగదొక్కింది కాంగ్రెస్ ప్రభుత్వాలే. వారిని మంచి పదవులిచ్చి గౌరవించింది మాత్రం నరేంద్రమోదీ.పొత్తులున్నప్పుడే కొట్లాడుకునే ఇండియా కూటమి పరిస్థితి గమనించండి. వారిలో ప్రధాని అభ్యర్థి ఎవరో కూడా చెప్పలేరు.మన బలహీన వర్గాల బిడ్డ అయిన ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతున్నాను. ఈ ఎన్నికల సమయంలో నేను సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డి గెలుపు, మల్కాజగిరిలో ఈటల గెలుపుకోసం నేను ప్రతీ కాలనీలలో ప్రచారం చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. కమలం గుర్తుకు ఓటు వేసి ఈటల అన్నను గెలిపించాలని కోరుతున్నాను.






-బి ఫారం మల్లు రవికి బదులు సంపత్ కి ఇవ్వాలి
-17 తారీకు వరకు కాంగ్రెస్ పార్టీ 2 టికెట్స్ మాదిగలకు కేటాయించాలి
-పార్టీ సభ్యత్వం లేని కావ్య కి టికెట్ ఎలా ఇచ్చారు
-మంత్రి దామోదర్ రాజనరసింహ కి విలువ లేదు
-మంత్రివర్గంలో ఒక్క ముస్లిమ్ మంత్రి కూడా లేరు
-కాంగ్రెస్ పార్టీ హయాంలో మాదిగలకు జరుగుతున్న అన్యాయం వెలుగులోకి తీసుకవస్తున్నాం
-మోత్కుపల్లి నరసింహారావు మొదటి నుంచి మాదిగలకు అండగా నిలబడ్డారు
-17 తర్వాత టికెట్లు కేటాయించకపోతే గో బ్యాక్ కాంగ్రెస్ అనే నినాదంతో తరిమి కొడతాం
-ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ

## నామినేషన్‌లకి ఇంకా సమయం ఉంది
## మార్పు జరగకపోతే
# ప్రళయమే

సోమాజిగూడ ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి): శుక్రవారం ఉదయం సామాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ కేటాయింపులో మాదిగలకు జరిగిన అన్యాయం పట్ల ఆవేదన వ్యక్తం చేసారు ..ఆయన అభిప్రాయం ని నిక్కచ్చిగా చెప్పారు. నా విమర్శలో న్యాయం ఉంది .. నేను బీజేపీ కి సపోర్ట్ చెయ్యడం లో అర్థం ఉంది.కంటోన్మెంట్ ఎస్ సి రిజర్వేషన్ స్థానం కూడా మాదిగలకు ఇవ్వలేదు.మోతుకుపల్లి మాటలకి కాంగ్రెస్ పార్టీ జవాబు చెప్పాలి. నామినేషన్ లకి ఇంకా సమయం ఉంది .. ఆ లోపు కూడా మార్పు జరగకపోతే ప్రళయం తప్పదు..బి ఫారం మల్లు రవికి బదులు సంపత్ కి ఇవ్వాలి.పార్టీ సభ్యత్వం లేని కావ్య కి టికెట్ ఇచ్చారు.

మంత్రి దామోదర్ రాజనరసింహ కి విలువ లేదు....బాబు జగ్గీవాన్ భవనం ఆవిష్కరించిన రోజు దామోదర్ నరసింహ కి ఆహ్వానం లేదు.రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మాదిగల తరపునా ఉన్న దామోదర్ నరసింహ ఉన్నట్టు కూడా రేవంత్ కి గుర్తు లేదు.రెడ్లు మాలలు వేస్తె గెలవలేదు .. కెసిఆర్ ప్రభుత్వం మీద ఉన్న కోపం తో అధికారంలోకి వచ్చారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన అధికారులందరూ వెలమలే....ఫోన్ ట్యాపింగ్ లో పీపీ గా సాంబ శివ రెడ్డి ని నియమించారు .. అన్నింటిలోను రెడ్డి ఆధిపత్యం నే ఉంది.షబ్బీర్ అలీ రేవంత్ రెడ్డి ని పొగిడారు .. కానీ ఒక్క ముస్లిమ్ మంత్రి కూడా లేరు.ముస్లిం ఓట్లు అన్ని కాంగ్రెస్ పార్టీ కి వేశారు అని అన్నారు .

అయినప్పటికీ మంత్రి వర్గంలో చోటు దక్కలేదు.17 తారీకు వరకు కాంగ్రెస్ పార్టీ 2 టికెట్స్ మాదిగలకు కేటాయించాలి...లేకపోతే గో బ్యాక్ కాంగ్రెస్ అనే నినాదంతో ప్రజలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీని మాదిగ వాడలకు రానివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించడం జరిగింది.



## ఫొటో జర్నలిస్టు నర్రా రాజేష్ కుటుంబానికి
# అండగా ఉంటాం
### -మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి): యువ ఫొటో జర్నలిస్ట్ నర్రా రాజేష్ ఆకస్మిక మరణం అత్యంత విషాదకరమని, అతని కుటుంబానికి తాము అండగా ఉంటామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం నాడు బషీర్‌బాగ్‌లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజేష్ సంస్మరణ సభ నిర్వహించారు. అసోసియేషన్ నుండి బాధిత కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.

ఆయా పత్రికల్లో ఫోటో జర్నలిస్టుగా సేవలందించిన రాజేష్, ఎంతో బాధ్యతగా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాడని ఆయన కొనియాడారు. మీడియాకు ఫొటో జర్నలిస్టులు కళ్ళు, చెవుల లాంటి వారన్నారు. పత్రికల్లో వార్తలకు సాక్ష్యంగా నిలిచేది ఫొటోలేనని, ఆ ఫొటోల కోసం ఫొటో జర్నలిస్టులు పడే తిప్పలు వర్ణనాతీతమని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పాత్రికేయ వృత్తి అభద్రతా, అత్యంత ప్రమాదకరమైనట్లు ప్రజాస్వామిక దేశాలకు ఐక్యరాజ్య సమితి ఎప్పుడో సూచించిందని ఆయన గుర్తుచేశారు. ఫొటో, వీడియో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత పై మీడియా సంస్థల యాజమాన్యాలు దృష్టి సారించాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్ అలీ మాట్లాడుతూ.. ప్రాణాలను ఫణంగా పెట్టి మీడియా రంగంలో వృత్తి బాధ్యతలు నిర్వహిస్తున్న ఫోటో, వీడియో జర్నలిస్టుల జీవితాలు అంధకారంలో మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో లాఠీలను, తూటాలను, కేసులను లెక్కజేయకుండా ఫోటో జర్నలిస్టులు పోషించిన సాహసవంతమైన పాత్ర అభినందనీయమన్నారు.

ఫొటో, వీడియో జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తమ సంఘం నాటి నుండి నేటివరకు అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఎప్పుడూ చిరునవ్వులతో పలకరించే రాజేష్ ఆకస్మిక మృతి తమను ఎంతో కలచివేసిందని, అతని కుటుంబానికి చేయూతనిస్తామని విరాహత్ అన్నారు. హెచ్‌యూజే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. రాజేష్ మృతితో తమ సంఘం క్రియాశీలక సభ్యుడిని కోల్పోయిందన్నారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి హరి, జేఎన్‌జేహెచ్ఎస్ అధ్యక్షులు బి.కిరణ్ కుమార్, రాజేష్ భార్య లావణ్యతో పాటు ఫోటో జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ముగిసిన శిక్షణ కార్యక్రమం
### 47వ బ్యాచ్ కి చెందిన 84 మంది భూవైజ్ఞానిక శాస్త్రవేత్తలు

రంగారెడ్డి ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి): శుక్రవారం 12-04-2024 భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ (జి.యస్.ఐ.టి.ఐ.) యొక్క M.S. కృష్ణన్ ఆడిటోరియం లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రిక్రూట్ చేయబడిన 47వ బ్యాచ్ భూవైజ్ఞానిక శాస్త్రవేత్తల యొక్క ఓరియంటేషన్ కోర్సు ముగింపు కార్యక్రమము నిర్వహించారు. శ్రీ. జనార్దన్ ప్రసాద్, డైరెక్టర్ జనరల్ అధ్యక్షతన ముగింపు సభ జరిగింది. ఈ కార్యక్రమంలో డా. మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మరియు హెడ్ మిషన్-V, డిప్యూటీ డైరెక్టర్ జనరల్స్ మరియు డైరెక్టర్లు, అధ్యాపకులు మరియు శిక్షణా సంస్థ ఉద్యోగులు కూడా పాల్గొన్నారు. కోర్సు యొక్క ముగింపు కార్యక్రమంలో శ్రీ శ్యామ ప్రసాద్ భూటియా, డైరెక్టర్ హైదరాబాద్ కోర్సు యొక్క పూర్తి వివరాలు అందించారు. శిక్షణ పొందిన ట్రైనీ ఆఫీసర్స్ తమ అభిప్రాయాలను పంచుకున్నారు. శిక్షణ పొందిన ట్రైనీ అధికారుల అందరికీ డైరెక్టర్ జనరల్ మరియు డిడిజి & హెడ్, మి-V చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందిచారు. డా. మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మరియు హెడ్ మిషన్-V, మాట్లాడుతూ 7నెలల పాటు సాగిన ఈ శిక్షణా కార్యక్రమాన్ని క్రమశిక్షణ, మరియు అంకితభావం తో విద్యార్థి దశ నుంచి ప్రొఫెషనల్ జియోలజిస్ట్ గా విజయవంతంగా పూర్తి చేసిన అధికారులందరినీ అభినందించారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో శిక్షణ సమయంలో వారు నేర్చుకున్న జ్ఞానాన్ని తమ తదుపరి ఫీల్డ్స్ లో ఉపయోగించి మన దేశం ఆత్మనిర్బర్ భారత్ కావటం లో తమ వంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. జనార్దన్ ప్రసాద్, డైరెక్టర్ జనరల్, తన ప్రసంగంలో జి.ఎస్.ఐ అత్యుత్తమ జియోసైన్స్ ఆర్గనైజేషన్ అని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి దోహదపడే క్రిటికల్ మరియు స్ట్రాటజిక్ ఖనిజ నిక్షేపాల అన్వేషణకు 47 వ కొత్త బ్యాచ్ జియలగిస్టు తమ నైపుణ్యాన్ని వినియోగించి వంతు కృషి చేయాలని ఆయన ట్రైనీ అధికారులకు సూచించారు. 47వ బ్యాచ్ కి చెందినా మొత్తం 84 మంది జియాలజిస్టులు దేశంలోని వివిధ ప్రాంతాలలో 18-09-2023 నుంచి 12-04-2024 వరకు సుమారు 7 నెలల పాటు విస్తృతంగా శిక్షణ పొందారు అని డాక్టర్. మల్లేష్ గంజి, ప్రజా సంబంధాల అధికారి, తెలియజేశారు.

## అయోధ్య రామాలయంలో
# మరో అద్భుతం..
### ఏప్రిల్ 17న శ్రీరామ చంద్రుడికి సూర్య తిలకం..



హైదరాబాద్, ఏప్రిల్ 12 (ప్రజాకలం ప్రతినిధి): అయోధ్య రామ మందిరం నిర్మాణంలో అడుగడుకునా అద్భుతాలే. అందులో ఒకటి సూర్యతిలకం. ఏటా శ్రీరామనవమి రోజు ఈ ప్రత్యేకత భక్తులకు దర్శనమివ్వబోతోంది... ఏప్రిల్ 17 శ్రీరామనవమి...ఈ ఏడాది నవమికి మరింత ప్రత్యేకత ఏంటంటే...తన జన్మభూమి అయోధ్యలో శ్రీరామ చంద్రుడు కొలువుతీరిన తర్వాత వచ్చిన మొదటి శ్రీరామ నవమి. వేల సంవత్సరాలకు పైగా చెక్కుచెదరకుండా నిర్మించిన అయోధ్య ఆలయంలో అడుగడుగునా ప్రత్యేకతలే. అందులో ఒకటి సూర్య తిలకం. శ్రీరామనవమి రోజు గర్భగుడిలో ఉండే రాముడి నుదుట సూర్య కిరణాలు ప్రసరించేలా ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి సందర్భంగా అయోధ్యలో ఒక అద్భుతం చోటు చేసుకోనుంది. గర్భగుడిలో ఉన్న శ్రీరాముడి విగ్రహం నుదిటిపై సూర్యుడి కిరణాలు ప్రసరించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. కోట్లాది మంది హిందువుల కల సాకారమవుతున్న వేళ అయోధ్య మందిరంలో ఏర్పాటు చేస్తున్న సూర్య తిలకం విశిష్టతలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.ఆయోధ్యలో నిర్మితమైన రామమందిరంలో తొలిసారి శ్రీరామ నవమి ఉత్సవాలు జరగనున్నాయి.

500 సంవత్సరాల తర్వాత ఆయన జన్మస్థలమైన అయోధ్యలో ఈ ఏడాది రామనవమి వేడుకలు నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 17న మధ్యాహ్నం 12 గంటలకు సూర్యకిరణాలు రాముని నుదుటిపై 75 MMవ్యాసార్థంలో వృత్తాకార తిలకంలా 6 నిమిషాల పాటు ప్రకాశించనున్నాయి. శ్రీరామనవమి రోజు ఆలయాన్ని దర్శించే భక్తులు ఈ అరుదైన ఘట్టాన్ని వీక్షించే అవకాశం లభిస్తుంది. నవమి రోజు శ్రీరాముడికి సూర్య తిలకం పడేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. దీనికి సంబంధించి ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. శ్రీరామనవమి రోజు సూర్యుడి కిరణాలు నేరుగా రామ్ లల్లా విగ్రహం నుదుటి మీద పడేలాగా ఏర్పాటు చేశారు. లెన్స్ ప్రత్యేక అద్దాల సహాయంతో ఈ ప్రత్యేక వ్యవస్థ రూపొందించి సూర్య తిలకం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ట్రస్ట్ అధికారులు వెల్లడించారు. శ్రీరామనవమి రోజు మాత్రమే ఈ అద్భుతం జరుగుతుంది. శ్రీరామనవమి రోజు మధ్యాహ్నం 12 గంటలకు ఈ ప్రక్రియ మొదలు కాబోతుంది. సుమారు ఆరు నిమిషాల పాటు గర్భగుడిలోని శ్రీరాముని విగ్రహం నుదుటి మీద సూర్యకిరణాలు పడేలాగా ఏర్పాట్లు చేశారు. ఈ టెక్నాలజీని సీఎస్ఐఆర్ ఆధ్వర్యంలో సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ రూపొందించింది. దీనికి సంబంధించి ట్రయల్ రన్ నిర్వహిం చారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com